# కర్నూలు | నంద్యాల
# వార్త

15 సెప్టెంబర్ 2025 | సోమవారం | పేజీలు 4


## నంద్యాల జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికిన ఆత్మకూరు డిఎస్పీ

**: జిల్లాలో శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా**

**ఆత్మకూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుశాఖలో ఐపిఎస్ అధికారులను బదిలీలు చేపట్టిన నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా బదిలీపై వెల్లడంతో ఆ స్థానంలో నంద్యాల జిల్లా ఎస్పీగా సునిల్ షెరాన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం అందరికి తెలిసిందే. నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడంతో ఆత్మకూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి ఆర్.రామాంజినాయక్ ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, ఎస్ఐ వెంకట నారాయణరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పూలపుష్పంతో జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. జిల్లా వ్యాప్తంగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడంతో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పెద్దఎత్తున్న అక్కడికి తరలి వెళ్లి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి పూలపుష్పాలతో మార్యదపూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ ఆహ్వానం పలికారు. శాంతి భద్రత పర్యవేక్షణపై ప్రత్యేక నిఘా ఉంచే విదంగా పోలీసుశాఖ కీలకంగా పనిచేస్తుంది. అసాంఘిక శక్తులకు ఎలాంటి తావులేకుండా ఫిర్యాదు దారులను మర్యాద పూర్వంగా గౌరవిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలను పాటించే విదంగా పోలీసు వ్యవస్థ పనిచేయనుంది. ఆత్మకూరు పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో శాంతి భద్రతలు అదుపులో ఉంటూ ఫిర్యాదు దారుల నుంచి వచ్చే సమస్యను పరిష్కరించి ఫ్రేండ్లి పోలీసులు అంటూ ప్రజలకు డివిజన్ పరిధిలో విస్తృతంగా సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లా ఎస్పీ రాకతో శాంతి భద్రతలపై కట్టుదిట్టమైన భద్రత నిర్వహించి ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విదంగా డిఎస్పీ రామాంజి నాయక్ ముందుకు వెళ్తున్నారు.



## వేంపెంట గ్రామంలో..
## పోలీసుల కార్డెన్‌సెర్చ్

- అనుమానిత ప్రాంతాల్లో, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో సోదాలు
- 15 మద్యం బాటిళ్లు, 8 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
పాములపాడు మండలంలోని వేంపెంట గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు, కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ పోలీస్ సిబ్బందితో కలిసి కార్డెన్‌సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. గ్రామంలో అనుమానితులు, నేరచరిత్ర గలవారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం కలిగివున్న శంకర్‌నాయక్‌ను అరెస్టుచేసి 15 మద్యం క్వార్టర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ధృవపత్రాలు లేని 8 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించారు. పొలాల్లో రైతులు గట్ట వద్ద నీటి విషయంపై, కాల్వల వద్ద గొడవలు పడరాదని చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి కేసులు పెట్టుకోవద్దని సూచనలు చేశారు. స్నేహాభావంతో గ్రామంలో ఒకరికోకరు కలిసి జీవించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులు వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వరాదని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతులు అప్పల బాధతో క్షణీకావేశంతో ఆత్మహత్యలకు పాల్పడరాదన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిసే కఠిన చర్యలుంటాయని తెలిపారు. గ్రామాల్లో బాల్యవివాహాలపై అవగాహన పెంచుకోవాలని సూచనలు చేశారు. ప్రతివాహనదారుడు లైసన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు.



# పిజిఆర్ఎస్ చుట్టూ.. ప్రదక్షిణలు..!

- II పర్యాయాలు అర్జీ ఇచ్చిన ఒకే బాధితులు
- ఆరు పర్యాయాలు అర్జీ ఇచ్చిన మరో బాధితుడు
- వినతులకు పరిష్కారం లేక ప్రజల వెతలు
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని వైనం
- స్పష్టత ఇవ్వని అధికారులు




**ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం.. అర్జీలు తీసుకోరండి.. అంటూ ప్రభుత్వాధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అధికారుల మాటలు నమ్మి అర్జీలు ఇచ్చిన బాధితులు పరిష్కారం కాక పదే పదే పిజిఆర్ఎస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రజల ఫిర్యాదులను పక్కాగా.. స్పష్టంగా.. నాణ్యతతో పరిష్కరించా లని.. జిల్లా కలెక్టర్ పదేపదే చెప్తుంటారు. కానీ చాలామంది అర్జీదారులు సమస్యలు పరిష్కారం కాక అల్లాడు తూనే ఉన్నారు. ఒక ఫిర్యాదు వస్తే పరిష్కరించడమా.. లేదంటే పరిష్కరించలేని ఫిర్యాదు అని స్పష్టత ఇవ్వడం చేయాలి. ఇక్కడ అలాంటి పరిస్థితి లేదు.. అర్జీదారులకు స్పష్టత ఇవ్వరు.. దీంతో చాలామంది బాధితులు పీజీఆర్ఎస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గతంలో ఇలాంటి వ్యవహారాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.. చివరకు మందలించడం కూడా మానేశారు. ఏది ఏమైనా కొందరు అధికారులు పీజీఆర్ఎస్ అంటే ప్రతివారం జరిగే ఒక టైం పాస్ కార్యక్రమం లాగా చూస్తున్నట్లు చర్చ జరుగుతుంది. ఇంకా కొందరు ఘనులైన అధికారులు సీఎంఓ నుంచి వచ్చిన ఫిర్యాదులను.. ఆన్లైన్లో కనీసం ఓపెన్ చేసి కూడా చూడని పరిస్థితి.. కర్నూలు జిల్లాలో ఉంది..!**

**కర్నూలు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** . ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారి పోతుంది. తమ సమస్యల పరిష్కారం కాక ప్రజలు పిజిఆర్ఎస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేని పరిస్థితి నెలకొంది. సాధారణంగా పి జి ఆర్ ఎస్ లో రెవెన్యూ విభాగానికి సంబంధించిన భూవివాదాలపై ఫిర్యాదులు అధికంగా ఉంటాయి. తరువాత పెన్షన్లు, తదితర సమస్యలు ఉంటాయి. అదే క్రమంలో పంచాయతీలు, మున్సిపాలిటీలకు సంబంధించి మౌలిక సదుపాయాలపై, ఇతరత్రా సర్టిఫికెట్ల కొరకు ఫిర్యాదులు వస్తుంటాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం బాధితుడు జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కరించాల్సింది మాత్రం సంబంధిత మండల రెవెన్యూ అధికారి మాత్రమే... అంటే ఒక తహసిల్దార్ వద్ద సమస్య పరిష్కారం అయితే అక్కడితో సమస్య సమసి పోతుంది. లేదంటే తహసిల్దార్ కార్యాలయం.. తర్వాత ఆర్డీవో కార్యాలయం.. లేదంటే సబ్ కలెక్టర్ కార్యాలయం.. అది కాదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం.. అదే కాదంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం వరకు ఫిర్యాదు వెళుతుంది. ఇలాంటి ఫిర్యాదులు కలెక్టర్ ఆధ్వర్యంలోని పీజీఆర్ఎస్ వచ్చినప్పుడు కలెక్టర్ పదేపదే..

• వివరాలు 2లో

## అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించను

**: జిల్లా యస్పి సునీల్ షేరాన్**

**నంద్యాల, సెప్టెంబరు 14, ప్రభాతవార్తప్రతినిధి**
శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక కార్యాకలాపాలను ఉపేక్షించే ప్రసక్తి లేదని జిల్లా యస్పిగా నూతనంగా బాద్యతలు చేపట్టి సునీల్ షేరాన్ అన్నారు. ఆదివారం ఉదయం 11గంటలకు నంద్యాల నూతన యస్పిగా సునీల్‌షేరాన్ బాద్యతలు స్వీకరించయారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న అదిరాజ్‌సింగ్ రాణాను ప్రభుత్వం డిపిపి ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశిస్తు ఆయన స్థానములో గతంలో వివిద చోట్ల షేరన్ను గ్రైండులో పని చేసిన యస్పి సునీల్ షేరాన్ నంద్యాల యస్పిగా నియమించారు. ఈయనకు ఆదివారము అదిరాజ్‌సింగ్ రాణా బాద్యతలు అప్ప గించారు. దీనితో వేదపండితులు ఆశీర్వదించాగా యస్పిగా ఆయనబాద్యతలు చేపట్టారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు విశాఖ నక్సల్స్ ప్రాంతాల్లో పని చేయడము జరిగిందని చెప్పారు. ఇక్కడున్న పరిస్థితులను రెండు మూడు రోజుల్లో అవగాహణ చేసుకుంటామని చెప్పారు. ముఖ్యంగా శాంతి భద్రతలను విఘాతము కలిగించే మట్కా, జూదము, ఇలాంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచడము జరుగుతుందని చెప్పారు. శాంతి భద్రతలకు ఎవరైన విఘాతము కలిగిస్తే ఎంతటివారైన ఉపేక్షించే ప్రసక్తిలేదన్నారు. పోలీసు వ్యస్థపై నమ్మకం పెంచేలా సమర్ధవంతమైన చర్యలు తీసుకుంటామని అలాగే ప్రజలకు న్యాయం పొందేందుకు పోలీసు స్టేషన్‌కు నిర్బయంగా వెల్లి పిర్యాదు చేయాలని చెప్పారు.



# ప్రగతికి వారధులు.. ఇంజనీర్‌లు..!

- అపార విజ్ఞాన భాండం..మోక్షగుండం..
- చరిత్రకు సాక్ష్యాలు..ఇంజనీర్‌ల ప్రతిభా పారవాలు..
- నేడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి..
- ఇంజనీర్ల దినోత్సవం..





**""ఎలాంటి అత్యాధునిక పరికరాలు, టెక్నాలజీ లేని సమయాల్లో నాటి ఇంజనీర్లు, స్థపతులు నిర్మించిన కట్టడాలు శతాబ్దాలు దాటినా చెక్కు చెదరకుండా చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.. ఇంజనీర్లు అంటే ప్రగతి వారధులే కాదు...సమాజవారధులు కూడా..కాలానుగుణంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అద్భుత కట్టడాలు, ప్రాజెక్టులతో దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించే వారు ఇంజనీర్లు..భారతీయ తొలి ప్రసిద్ధ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య.. ఇంజనీరింగ్ రంగంలో భారతదేశానికి కీర్తి కిరీటంలా నిలిచారు మోక్షగుండం విశ్వేశ్వరయ్య.. ఆయన తన ప్రజ్ఞా పారవాలతో బీళ్లను సైతం సస్యశ్యామలం చేసారు.. నదులపై నిర్మించిన ఆనకట్టలు.. ప్రజ్ఞకు తార్కాణంగా నేటికీ నిలిచి ఉన్నాయి.. 1861 సెప్టెంబరు 15వ తేదిన విశ్వేశ్వరయ్య జన్మించారు. ఆయన జయంతి రోజున ఏటా ఇంజనీర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు"".**

**కోసిగి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**
**సామాన్య కుటుంబంలో పుట్టి:** సామాన్య కుటుంబంలో పుట్టిన మోక్షగుండం స్వయంకృషితో ఉన్నత స్థాయి సాంకేతిక ప్రజ్ఞామూర్తిగా పేరు గడించారు.. సివిల్ నిర్మాణాలు, నీటిపారుదల, వరదల నివారణ కోసం ప్రత్యేక నిర్మాణాలు ఇలా ఎన్నో విశిష్టమైన కట్టడాల నిర్మాణంతో.. ఇతర దేశాల సాంకేతిక నిపుణుల ప్రశంసలు పొందారు. 1861లో కర్ణాటకలోని కోలార్ జిల్లాలో జన్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకులు ప్రకాశం జిల్లా మోక్షగుండం గ్రామానికి చెందిన వారే..అయితే ఆయన బెంగళూరు, పూణెలలో విద్యాభ్యాసం చేసి సివిల్ ఇంజనీరింగ్‌లో ప్రతిభ చూపారు. ప్రత్యేకించి నీటిపారుదల నిర్మాణాలపై అధ్యాయనం చేసిన ఆయన ఆ రంగంలో సమకాలిన ఇంజనీర్ల కంటే ఎంతో ఉన్నత స్థానంలో నిలిచారు. 1908లో మైసూరు మహారాజు తన రాష్ట్రంలోని రాజ్యసభ చీఫ్ ఇంజనీరుగా నియమించారు. ఆయన మార్గదర్శకత్వంలోనే కావేరి నదిపై కృష్ణరాజసాగర్ నిర్మించారు. 1912లో మైసూరు దివాన్ అయ్యారు. కర్ణాటకలో ఆయనదైన ముద్రగల నిర్మాణాలెన్నో నేటికి అందరినీ ఆకర్శిస్తూ చెక్కుచెదరకుండా ఉన్నాయి..

**ప్రతిభ చాటిన ఇంజనీరు మోక్షగుండం:**
మనిషికి కూడు, గుడ్డతో పాటు నీడ కూడా అవసరమే.. సమాజం అభివృద్ధి చెందేకొద్ది..ఇళ్లతోపాటు మానవుని మనుగడకు ఎన్నో కట్టడాలు అవసరమవుతాయి.. కర్మాగారాలు, ప్రాజెక్టులు, కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు ఇలా ఎన్నో నిర్మాణాలతో ఇంజనీర్లు తమ ప్రతిభ, ఉనికిని చాటుతూనే ఉన్నారు..తన ప్రతిభతో భారతదేశంలోనే గాక ప్రపంచంలోని మరెన్నో దేశాల...

• వివరాలు 2లో

# గంజాయి.. పట్టివేత..!

**: అరకు నుంచి తరలిస్తున్న నిందితులు**
**: ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న కర్నూల్ నాలుగో పట్టణ పోలీసులు**
**: నడిరోడ్డుపై పోలీసుల హంగామా..!**

**కర్నూలు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలో బళ్లారి చౌరస్తా ప్రాంతంలోని ఫ్లైఓవర్ పై సాయంత్రం 6 గంటలకు చిన్నపాటి గందరగోళం నెలకొంది. పోలీసు జీపులు... ఒక కారు.. గంజాయి ప్యాకెట్లు సర్దుతున్న పోలీసులు కనిపించారు. అటు ఇటుగా వెళ్తున్న జనం ఆసక్తిగా అక్కడ వాహనాలు ఆపారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఏం జరిగిందని పరిశీలిస్తే గంజాయి దొంగలను పోలీసులు పట్టుకున్నారట.. మరి అక్కడ స్పాట్లో పట్టుకున్నారా.. లేక సీన్ రీ కంస్ట్రక్ట్ చేస్తున్నారా.. అదిగాక ఎవిడెన్స్ కోసం అక్కడికి నిందితులను తెచ్చారా... తెలియదు కానీ.. నడిరోడ్డుపై గందరగోళం అయితే నెలకొంది. ఈ గందరగోళానికి సంబంధించిన వివరాలు చెప్పేందుకు పోలీసులు సుముఖత వ్యక్తం చేయలేదు. కర్నూలు నగర శివారులోని పంచలింగాల గ్రామానికి చెందిన నరేంద్ర అలియాస్ నాని అనే వ్యక్తి గత పది సంవత్సరాలుగా గంజాయి హోల్ సేల్ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే 10 సంవత్సరాల నుంచి పోలీసులు పట్టుకోలేదా.. అనే ప్రశ్న ఇక్కడ బాగుండదు. చాలా కాలంగా అదే పని చేస్తూ ఇక్కడి నుంచి కారులో అరకు ప్రాంతానికి వెళ్లి అక్కడ గంజాయి తీసుకొని కారు డోర్స్ లో.. ఇతర లోపల భాగాల్లో పెట్టుకొని కర్నూలుకు తీసుకురావడం అతని పని. ఇక్కడ అతనికి ఉన్న సబ్ వ్యాపారులకు అతను గంజాయిని విక్రయిస్తే.. వారు చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి నగరంలో వివిధ ప్రాంతాల్లో విచ్చలవిడిగా అమ్ముకుంటారు. ఇదే క్రమంలో ఆదివారం అరకు నుంచి వస్తున్న కారును ఓ క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ నిఘా ఉంచి చాకక్యంగా ట్రేస్ చేయగలిగాడు. ఆ మేరకు కారును పట్టుకున్నారు. నరేంద్ర తో పాటు మరో నలుగురు యువకులు కారులో ఉన్నారు. వారిలో నంద్యాలకు చెందిన ఓ హెడ్ కానిస్టేబుల్ కుమారుడు సైతం ఉన్నట్లు సమాచారం. వారంతా అరకు వెళ్లి అరకు నుంచి ఎన్నో చెక్ పోస్టుల తనిఖీలలో విషయం బయటపడకుండా చాలా జాగ్రత్తగా.. హుండాయ్ గ్లాంజా కారులో కర్నూలు నగరానికి సుమారు 20 కేజీలు గంజాయి తీసుకువచ్చారు. వారిని పట్టుకున్న పోలీసులు విచారించి వారి నుంచి పూర్తి వివరాలు తీసుకొని విచారిస్తున్నారు. కాగా సదరు ముఠా తీసుకువచ్చే గంజాయి కర్నూలు నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. ఈగల్ ఎక్కడ... మత్తు పదార్థాలు నివారణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ బృందాలు ఏం చేస్తున్నాయి.. అనే ప్రశ్న ఈ సంఘటనలో స్పష్టంగా కనిపించింది. జాతీయ రహదారిపై గంజాయి పట్టివేతకు సంబంధించి హంగామా జరిగింది. సాధారణంగా కాలేజీ విద్యార్థులకు ఈ మధ్యకాలంలో ఈగల్ బృందాల పేరు బాగా అలవాటయింది. దీంతో ఈగల్ టీమ్స్ పట్టుకున్నాయేమోనని చర్చించుకున్నారు. కానీ నాలుగవ పట్టణ పోలీసులు గంజాయి ప్యాకెట్లు సర్దుకోవడంలో బిజీగా ఉన్నారు. కానీ అక్కడ ఈగల్ బృందాలు ఎవరు కనిపించలేదు. అలాంటి పరిస్థితుల్లో నింపాదిగా ఇద్దరు అధికారులు అక్కడికి వచ్చినట్లు సమాచారం. ఇప్పటివరకు ఈగల్ బృందాలు విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాములు మినహా.. ఎలాంటి మత్తు పదార్థాలు పట్టుకున్న సంఘటనలు లేవు.. ఏది ఏమైనా ఈగల్ బృందాల పనితీరు జిల్లాలో వేలవంగా ఉందనటంలో సందేహం లేదు. అంతేగాక అవగాహన కార్యక్రమాలకు కళాబృందాలను పెడితే సరిపోతుంది. పోలీసులు అవసరమా అనే ప్రశ్న కూడా వినిపిస్తుంది. ఏది ఏమైనా జిల్లాలో మత్తుపదార్థాల నివారణపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.





# బేరం (వెనక్కి) డ్రామానా..?

- హద్దులు దాటిన గర్భిణి మృతి పంచాయతీ.?
- వైద్యుల ఆగ్రహంతో వెనక్కి తగ్గిన సీనియర్ వైద్యుడు
- రాజకీయ పలుకుబడితో తప్పించుకునేందుకు ప్రయత్నం
- జిల్లా కలెక్టర్ గారే స్పందించాలి

**"వైద్యో నారాయణ హరీ అని వైద్యులను దేవుళ్లతో పోల్చుతారు. కానీ ఎమ్మిగనూరులో కొంతమంది వైద్యులు మాత్రం రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రైవేటు వైద్యం రోజు రోజుకు ప్రమాదకరంగా మారుతుంది. అధికారుల నిర్లక్ష్యంతో అడుగడుగునా పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లను జలగల్ల పీడిస్తున్నప్పటికీ రోగుల ప్రాణాలు నిలుస్తాయా..అన్నది గ్యారెంటీ లేకుండా పోతుంది. తాజాగా ఎమ్మిగనూరులో ఓ ప్రైవేట్ నర్సింగ్ హోంలో జరిగిన సంఘటనతో మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామంతో ప్రైవేట్ వైద్యం అంటేనే జనం జంకుతినే పరిస్థితులు ఏర్పడ్డాయి. నిత్యం ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఏదో ఒక చోట అమానుష ఘటనలు జరుగుతున్నప్పటికి వారికి ఉండే పలుకుబడితో అవి వెలుగులోకి రాకుండా తొక్కిపడేస్తున్నారు అనే విమర్శలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి సంఘటనే నర్సింగ్ హోం లో చనిపోయిన నిండు గర్భిణీ మృత దేహనికి బేరం కట్టి..ఇప్పుడు రాజకీయ పలుకుబడి, పలు ప్రైవేట్ వైద్యులు ఆగ్రహం తట్టుకోలేక బేరం కాస్త (వెనక్కి) డ్రామాగా మార్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి."**



**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
ప్రస్తుతం కొంతమంది ప్రైవేట్ వైద్యులు ఆదాయమే పరమావధిగా ఆలోచిస్తూ కాన్పులు చేసే విషయంలో తీసుకునే నిర్ణయాలు చూస్తుంటే వైద్యోనారాయణ హరి అనే మాట ప్రస్తుతం వైద్యో ఆదాయమే గురి అనే విధంగా తయారైయిందని చెప్పవచ్చు. ఒకప్పుడు ఎటువంటి స్కానింగ్‌లు లేకుండానే మహిళలు సాధారణ ప్రసవం జరిగేవి. కానీ ప్రస్తుతం అన్ని ఆధునిక సదుపాయాలున్న అధిక శాతం మహిళలు ప్రసవించాలంటే ఆపరేషన్లు దిక్కయ్యాయి. ఇందుకు కొన్ని ఆరోగ్య సమస్యలు కారణమైతే..మరి కొన్ని మాత్రం కొంతమంది వైద్యులకు ఆదాయ మార్గం. ఇందుకు ముఖ్య కారణం అనేక ప్రైవేట్ హస్పిటల్లో గర్భిణీలకు కాన్పులు చేసే విషయంలో కొంతమంది వైద్యులు లేనిది ఉన్నట్లు చెబుతూ, సాధారణ ప్రసవాన్ని కూడా ఆపరేషన్ దాకా తీసుకువెళుతూ ఆదాయం కోసం ప్రజల భయాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటూ లక్షలాధి రూపాయలు గడిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వైద్యుల నిర్లక్ష్యం వలన ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. బాధితులు కూడా నిర్లక్ష్యపు డాక్టర్లపై కేసులు పెట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సింది పోయి.. ఆసుపత్రి సిబ్బందితో అంతో..ఇంతో..తీసుకొని గమ్మున ఉండిపోవడంతో..ప్రైవేట్ వైద్యులు కొద్ది రోజులు గమ్మునుండి తిరిగి మృతుల కుటుంబాలకు చెల్లించిన డబ్బును తిరిగి సంపాదించుకునేందుకు పేద ప్రజల పై భారం వేసి వివిధ పరీక్షలు, స్కానింగ్‌ల పేరుతో దోపిడికి పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మిగనూరు పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిన సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

**- బేరం వెనక్కి..డ్రామానా..?**
ఎమ్మిగనూరు పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం ఓ ప్రైవేట్ నర్సింగ్ హోం లో ఓ నిండు గర్భిణి మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిన విషయమే. అందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ మృతురాలి..

• వివరాలు 2లో

## ఉల్లికి గిట్టుబాటు..
## రైతుకు ఎడబాటు..!

**- గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను దున్నేసిన రైతు..**

**కోసిగి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**
ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదనేది పాత సామెత..కానీ ఇప్పుడు ఉల్లి తెచ్చె కష్టాలు అంతంత కాదయ్యా అంటూ ఉల్లి రైతులు ఎడబాటు పడుతున్నారు.. తాను ఆరుగాలం పండించిన ఉల్లి పంటకు గిట్టుబాటు లేకపోవడంతో కళ్లెదుటే తన ట్రాక్టర్‌తో ఉల్లి పంటనుదున్నేసిన పరిస్థితి రైతులకు ఏర్పడింది..ఈ నేపథ్యంలో కోసిగికి చెందిన పోతుల అయ్యప్ప అనే రైతు తన పొలంలో వేసిన ఉల్లిపంటను ట్రాక్టర్‌తో దున్నేసాడు..ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకి పెట్టిన నిబంధనలకు ఉల్లి పంటను అమ్మడం కష్టంగా భావించారు.ఇప్పటికే లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడంతో పాటు కోత ఖర్చులకు, మార్కెట్‌కు తీసుకుపోవడానికి రవాణా ఖర్చులకు కష్టంగా భావించి పంటను దున్నేసినట్లు రైతు అయ్యప్ప వాపోయాడు..అలాగే పలుచోట్ల కొంత మంది ఉల్లిరైతులు ఉల్లికి గిట్టుబాటు ధర లేకపోవడంతో గొర్రెలను మేపడానికి మేతగా పంటను అప్పగించారు.. కష్టపడి పండించిన పంట కళ్లెదురుగా దున్ని వేయడంతో రైతుయ పోతుల అయ్యప్ప దు:ఖంతో కన్నీరు మున్నీరు అయ్యాడు.. ఇప్పటికైనా ప్రభుత్వం ఉల్లి రైతుల కష్టాలను గుర్తించి మద్దతు ధరను పెంచి రైతుల కష్టాలను తీర్చాలని రైతు పోతుల అయ్యప్ప ఆవేదన వ్యక్తం చేసారు..



# కోడుమూరు హంద్రీ బ్రిడ్జిపై అడుగడుగునా.. గుంతలే..!

- దంచి కొట్టిన వానలకు అద్వాన్నంగా మారిన రహదారులు - ఇబ్బందుల్లో ప్రయాణీకులు
- ఇతర రాష్ట్రాలకు.. ఈ రహదారే కీలకం
- యుద్ధప్రాతిపదికనగా పనులు చేపట్టాలని స్థానికుల వినతి





**కోడుమూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ః**
వరుసగా దంచి కొట్టుతున్న వానలకు కోడుమూరు ఆర్అండ్బి రహదారులు అద్వాన్నంగా మారాయి. కర్నూలు నుంచి కోడుమూరు మీదుగా వెళ్లే ఎమ్మిగనూరు, బళ్లారి వెళ్లే రహదారులన్నీ దెబ్బతిన్నాయి. దీంతో ఈ మార్గాన వెళ్లే రవాణా రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నాయి. ఇదే వానలకు కోడుమూరు హంద్రీ నదిపై నిర్మించిన బ్రిడ్జీ మార్గంకు కూడా అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో ఈ మార్గం ప్రాణాంతకంగా మారింది. ఈ గుంతలల్లో పలుచోట్ల ఇనుప కడ్డీలు పైకిలేచాయి. మరి కొన్న చోట్ల రహదారిలో ఏర్పడ్డ గుంతలకు రంధ్రాలు ఏర్పడ్డాయి. ఈ హంద్రీ నదిపై ప్రతి రోజు వేలాధిగా రాక పోకలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇలా రహదారికి ఏర్పడ్డ గుంతల వల్ల ఎప్పుడు ఏ క్షణాన ఎలాంటి ప్రమాదాలు సంబవిస్తాయోనన్న భయంతో ఈ మార్గాన ప్రయాణాలు సాగించే ప్రయాణీకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని హంద్రీ నదీ మార్గాన్ని దాటాల్సిన పరిస్థితులు ఏర్పడడం శోచనీయం. ఇలాంటి వాటితో పాటు స్థానిక సోమప్ప సర్కిల దగ్గర, ఆర్అండ్బి కార్యాలయంకు వెళ్లే మార్గాలల్లో కూడా రహదారులల్లో గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గాన ప్రతి రోజు కోడుమూరు మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ఆయా ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధులు కూడా తిరుగుతున్నారు. అయినా వారికి ఇక్కడ దెబ్బతిన్న రహదారుల గురించి చూసి చూడనట్లుగా గుంతల మార్గాలను దాటి వెళ్తున్నారని స్థానిక ప్రజలు, ప్రయాణీకులు అధికారుల వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

**అందుబాటులో ఉండని ఆర్అండ్బి అధికారులు ః** కోడుమూరు ఆర్అండ్బి సబ్‌డివిన్ కార్యాలయం ఇక్కడ ఏర్పాటు చేసినా.. ఆ కార్యాలయంలో పనిచేయాల్సిన అధికారులు స్థానికంగా ఉండడం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ కార్యాలయంలో కేవలం ఒక అటెండర్ మాత్రమే ఉంటున్నారు కానీ ఇక్కడ ఉండాల్సిన డి.ఇతో పాటు ఎ.ఇలల్లో ఏ ఒక్కరూ కూడా అందుబాటులో లేరన్న విషయం స్పష్టమవుతోంది. ఇక్కడ విధులను నిర్వహించాల్సిన అధికారులు తరుచూ విధులకు గైర్హాజర్ కావడంతో వల్లే కోడుమూరులో రహదారుల పరిస్థితులు దారుణంగా మారాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే కోడుమూరు రహదారులకు పనులు చేపట్టాలని ఇటీవల స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన సాగించిన విషయం తెలిసిందే. ఆ తరువాత వినతి పత్రం ఇవ్వాడానికి కార్యాలయంకు వెళ్లితే అక్కడ అధికారులు లేక పోవడంతో ఆ వినతి పత్రంను అక్కడున్న కుర్చికి వినతి పత్రంను అందజేసిన పరిస్థితి ఏర్పడడం గమనార్హం.

**వెంటనే యుద్ధప్రాతిపదికనగా పనులు చేపట్టాలని వినతి ః** భారీ వర్షాల మూలంగా దిబ్బతిన్న ఆర్అండ్బి రహదారులకు తక్షణమే యుద్ధప్రాతిపదికనగా పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పిజిఆర్ఎస్ చుట్టూ.. ప్రదక్షిణలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఫిర్యాదులు పరిష్కరించాలని చెప్పినప్పటికీ దిగువ స్థాయి అధికారులు పరిష్కరించడం లేదు. దీంతో ఒక్కో ఫిర్యాదారుడు నాలుగు నుంచి పది పర్యాయాలు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నాడు. దాదాపుగా 30 కంప్లైంట్లు రిపీటెడ్ గా వచ్చే కంప్లైంట్లే ఉన్నాయి. ఇలాంటి కంప్లైంట్ లపై గతంలో ఉన్నతాధికారులు సమీక్షించి... రెక్టిఫై కావు అనుకున్న ఫిర్యాదులను ఫిర్యాదుదారులకు స్పష్టంగా చెప్పేయాలి.. అని సూచించారు. కానీ రెక్టిఫై అవుతాయా .. కావా.. అనే విషయం కూడా అధికారులు అర్జీదారులకు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. అందుకు కారణం అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడమే... కర్నూలు నగరంలోని శివాని హాస్పిటల్ లో తమకు అన్యాయం జరిగిందంటూ.. న్యాయం చేయాలని ఒక జంట పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసింది. వారి ఫిర్యాదును కలెక్టర్ జిల్లా వైద్యశాఖ అధికారికి రిఫర్ చేశారు. అయితే సదర్ ఫిర్యాదు పై జిల్లా వైద్యశాఖ విచారణ జరిపి తాత్కాలిక నివేదిక ఇచ్చింది. అయితే సదరు నివేదికలో స్పష్టత లేదని బాధితులు మరో మారు పీజీఆర్ఎస్లో ఫిర్యాదు చేశారు. అలా ఫిర్యాదు చేయడంతో ఒక పర్యాయం జిల్లా వైద్యాధికారి విచారణ... మరో పర్యాయం సంబంధిత పోలీస్ స్టేషన్ విచారణ... చివరకు ఆర్డీవో విచారణ.. ఇలా ఇప్పటికి ఆ భాధిత జంట 11 పర్యాయాలు ఫిర్యాదు చేశారు. ఇప్పటికీ వారి ఫిర్యాదు పై న్యాయం జరుగుతుందా.. అనే స్పష్టత లేదు. అదే విధంగా కర్నూలు నగర శివారులలోని మిలటరీ కాలనీ కు చెందిన వ్యక్తి అక్కడి మిలిటరీ వారికి ఇచ్చిన భూములలో ఇతరులు ప్రవేశించారని.. ఆ విషయంపై విచారణ చేసి, న్యాయం చేయాలని పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును కర్నూలు రూరల్ తాసిల్దార్ కు ఫార్వర్డ్ చేశారు. అక్కడి విచారణ చర్యలు బాధితునికి సంతృప్తి ఇవ్వలేదు. అంతేగాక సదరు అధికారులు జాప్యం చేస్తున్నారని.. నిర్లక్ష్యం చేస్తున్నారని.. పి జి ఆర్ ఎస్ లో మరో మారు ఫిర్యాదు చేశాడు. ఇలా ఇప్పటికీ ఆరు పర్యాయాలు ఫిర్యాదు చేశాడు. ఇలా ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్లో ఇచ్చే ఫిర్యాదులు రిపీట్ అవుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో పీజీఆరెస్ పై ప్రజలలో నమ్మకం సన్నగిల్లుతోంది. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొన్ని ఫిర్యాదులు ఆన్లైన్లో సంబంధిత అధికారులకు వస్తున్నాయి. అలాంటి ఫిర్యాదులను కనీసం ఓపెన్ చేసి చూడటానికి కూడా కొందరు అధికారులకు సమయం లేదు. అలాంటి వారికి షోకాజ్ నోటీసులు ఇస్తానని గతంలో పిజిఆర్ఎస్లో కలెక్టర్ కూడా హెచ్చరించారు. అయినా మార్పు లేదు. ఇదంతా ప్రతి సోమవారం జరిగే ఓ మంచి టైం పాస్ కార్యక్రమం.. అందరూ జిల్లా అధికారులతో పిచ్చా పాటి ముచ్చటించుకోవచ్చు... లేదంటే పి జి ఆర్ ఎస్ పేరుతో కార్యాలయానికి వెళ్లకుండా సోంత పనులు చేసుకోవచ్చు అనే భావన కొందరిలో ఉంది. ఇక్కడ వింత విశేషం ఏమిటంటే.. బీజీఆర్ఎస్ కు చాలా మంది జిల్లా అధికారులు హాజరు కారు. వేర్వేరు కారణాలతో డుమ్మా కొడతారు. అప్పుడు వారి కార్యాలయం నుంచి మరో చిన్న అధికారి, లేదంటే సీనియర్ అసిస్టెంట్ స్థాయి వ్యక్తులు హాజరవుతున్నారు. ఇలాంటి విషయంపై గత కలెక్టర్ రంజిత్ భాష రెండు పర్యాయాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కచ్చితంగా హెచ్ ఓ డి లు హాజరు కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికి మాత్రమే పరిస్థితి సర్దుకుంటుంది. తర్వాత మళ్లీ షరా మామూలే.. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన పీజీఆర్ఎస్ పరిస్థితి ఇలా ఉంటే.. ఇక ఇతర కార్యక్రమాల పరిస్థితి ఎలా ఉంటుంది అనే చర్చ బాగా జరుగుతుంది..

## ప్రగతికి వారధులు.. ఇంజనీర్‌లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రశంసలు పొందిన ఉన్నత స్థాయి ఇంజనీరు మన మోక్షగుండం విశ్వేశ వ్వరయ్య..ఉమ్మడి నైజం మద్రాసు హైదారాబాద్ మహానగరంలోని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల వరదల నుంచి కాపాడేందుకు ఈ రెండు ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహామేధావి మోక్షగుండం..యూరప్‌లో సెలవులు ఆస్వాదించడానికి వెళ్లి నవాబ్ అభ్యర్థన మేరకు వెనక్కి వచ్చి కట్టించిన ప్రత్యేక ప్రాజెక్టులు ఇవి.. అప్పట్లో ఆయన హైదరాబాద్‌కు కానుకగా ఇచ్చిన డ్రైనేజీ వ్యవస్థ నేటికి అమలవుతోంది.. ఇంజనీర్‌గా మోక్షగుండం సాధించిన అతిపెద్ద విజయాలలో ఇవి కొన్నే..

**తిరుమల మొదటి ఘాట్‌రోడ్డు విశ్వేశ్వరయ్య ఘనతే :-**
నాడు కారడవిగా ఉండే తిరుమల కొండ నేడు సుందర ప్రాంతం.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం.. నడక మార్గాలు సరిగా లేని రోజుల్లో డోలీ వ్యవస్థలో తక్కువ సంఖ్యలో జనం తిరుమలకు చేరుకునేవారు..ఆధునాతన రోడ్డు మార్గం అందుబాటులోకి రావడంతో నేడు రోజుకు లక్షలాది మంది భక్తులు తిరుమలకు వచ్చే పరిస్థితులు వచ్చాయి.. కొండలు, బండలతో కూడిన ఎతైన ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టడంలో ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్యుడు..తిరుమలలో వెలసి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు అవసరమైన మొదటి ఘాట్‌రోడ్డును వేయడంలో మోక్షగుండం ఘనత సాధించాడు..1944వ సంవత్సరంలో మొదటి ఘాట్‌రోడ్డును అందుబాటులోకి తీసుకురావడంతో తిరుమల కొండకు ప్రయాణ మార్గం సులువైంది.. అభివృద్ధిలో ఘాట్‌రోడ్డు ముఖ్యపాత్ర పోషించాయి.. దీంతో నల్ల బుడ్డ బస్సులు తిరుమల కొండెక్కాయి.. అప్పటి మద్రాసు ఉమ్మడి బ్రిటీష్ గవర్నర్ ఆర్థర్‌హోప్ నేతృత్వంలో ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్వయానా తొలి ఘాట్ రోడ్డు రూపకల్పన చేసారు. ఇందు కోసం రూ.18 లక్షలు ఖర్చు చేసారు. మొదటి ఘాట్‌రోడ్డు నిర్మాణంలో మోక్షగుండం తన మేధస్సుతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎంతో జాగ్రత్తగా నిర్మించారు. కొండ చరియలకు దూరంగా, 52 మలుపులతో మొదటి ఘాట్‌రోడ్డు నిర్మాణం చేసారు..ఈ ఘాట్‌రోడ్డు నిర్మాణంతో కలియుగ దేవుడిగా కొలుస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం భక్తులకు కలిగించి ఘనత మోక్షగుండందే..

**భారత రత్న :-** భారతదేశానికి విశిష్ట సేవలందించిన ముగ్గురు గొప్ప ఇంజనీర్లుగా సర్ ఆర్థర్ కాటన్, కెఎల్.రావ్, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యలు చరిత్రలో నిలిచిపోతారు.. విశ్వేశ్వరయ్య ప్రజలకు చేసిన సేవలకు గానూ బ్రిటిష్ ప్రభుత్వం తరుపున ఐదవ కింగ్ జార్జ్‌నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్థర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించాడు.. 1955లో ఆయనకు భారతరత్న లభించింది.. ఇంజనీరుగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మరియు విశిష్టమైన నిర్మాణాలను దేశానికందించిన విశ్వేశ్వరయ్య భారతదేశపు పునర్మిర్మాణం, భారతదేశంలో ప్రణాళికాబద్దమైన ఆర్థిక విధానం అనే గ్రంధాలను రచించారు.. 8 విశ్వవిద్యాలయాలు వీరికి గౌరవ డాక్టరేట్‌లను ప్రధానం చేసాయి.. అతని సేవలకు గుర్తింపుగా వారి జయంతిని దేశమంతటా ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు..

**ఇంజనీరుగా విశేష కృషి :-** ఇంజనీరుగా బొంబాయి(ముంబై) పట్టణాభివృద్ధికి విశేష కృషి చేసారు.. 1903లో పూణే నగరానికి నీటిని సరఫరా చేసే పథకానికి రూపకల్పన చేసిన విశ్వేశ్వరయ్య ఖడక్ వాస్లా వద్ద ఆనకట్టకు ప్రమాదం లేకుండా నీటి ప్రవాహానికి తగినట్లుగా పనిచేసేలా మరియు అధిక నీటిని నిల్వ చేసేలా ఆటోమేటిక్ వరదగేట్లు నిర్మించి అందరి దృష్టినాకర్షించారు.. ఇది ప్రపంచ ఇంజనీర్ల మన్ననలను పొందింది..విదేశాల్లో కూడా అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి విదేశీ ఇంజనీర్ల మెప్పును పొందారు..

**ఆదర్శ సాంకేతిక నిపుణులెక్కడ :-** సాంకేతిక నిపుణుడు(ఇంజనీర్) అంటే అందరికీ అన్ని వేళలా తన ప్రతిభతో సాంకేతిక సేవలందించే వాడు.. అలాంటి ఇంజనీర్లు రాబోయే కాలంలో వచ్చే సమస్యలను సైతం దృష్టిలో ఉంచుకుని ఏ ప్రాజెక్టునైనా ఏ సాంకేతిక పనినైనా స్థిరంగా, నాణ్యతగా చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ విధుల్లో భాగంగా అంకితభావం, ప్రణాళికా బద్ధంగా ప్రాజెక్టును పూర్తి చేయడం, దీంతో పాటు సృజనాత్మకతతో కూడిన ప్రాజెక్టులను రూపొందించడం వంటివి ప్రధాన లక్షణాలు. నాటి శ్రీకృష్ణదేవరాయల ఆస్థానానికి పూర్వం నుంచి కూడా ఈ సాంకేతికనిపుణులు నగరాల రూపకల్పనలోనూ, నీటిపారుదల, కమ్యూనికేషన్ తదితర విభాగాల్లో సాంకేతికత, సృజనాత్మకతతో కూడిన మాస్టర్ ప్లాన్‌లను రూపొందించేవారు. శతాబ్దాల క్రితం సాంకేతిక పరికరాలు కూడా సరిగ్గా లేని రోజుల్లో నిర్మించిన అనేక భారీ నిర్మాణాలు నేటికీ చెక్కుచెదరలేదంటే అందుకు కారణం విధులు, బాధ్యతల్లో నాటి ఇంజనీర్లు చూపిన అంకితభావం.. దూరదృష్టి.. కానీ ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే ఇంజనీరింగ్ విద్య ఆరంభం నుంచే అంతా కార్పొరేట్ చదువులమయంగా మారిపోయింది. మోక్షగుండం జయంతి నాడు ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు దండలు వేసి నివాళులు అర్పించడం తప్ప ఆయన దారిలో నడుస్తున్న వారు కనిపించడం లేదని చెప్పవచ్చు..

## బేరం (వెనక్కి) డ్రామానా..?

**(మొదటి పేజీ తరువాయి ) :** బంధువులు వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఆందోళన చేపట్టారు. దీంతో వైద్యులు స్పందించి ఈ విషయం బయటకు పొక్కకుండా గుట్టుచప్పుడుగా మృతిరాలి కుటుంబ సభ్యులతో పంచాయితీ వైద్యశాలలో పంచాయితీ చేసి పెద్ద మొత్తంలో ఒప్పదం చేసుకోవడం జరిగింది. అయితే పెద్ద మొత్తంలో ఒప్పందం చేసుకున్న విషయం కాస్త ఆ నోటా..ఈనోటా..ఎమ్మిగనూరులో ఉన్న పలు ప్రైవేట్ వైద్యుల చెవిలో పడటంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో అందరూ సమావేశం కావాలని మెసేజ్ చేసుకున్నట్లు సమాచారం. దీంతో పలు వైద్యులు పెద్దసార్ కుమారుడిని మీరు ఉన్న వాళ్లు ఎంతైనా ఇస్తారు..మరి చిన్న చిన్న ప్రైవేట్ ఆసుపత్రి పెట్టుకుని సిబ్బందికి కూడ జీతాలు చెల్లించలేని వైద్యులు పరిస్థితి ఏమిటని..? ప్రశ్నించినట్లు సమాచారం. రేపు మా ప్రైవేట్ వైద్యశాలలో ఏదైనా సంఘటన జరిగితే అప్పుడు మా పరిస్థితి ఏమిటని..? అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో మంత్రాలయం నియోజకవర్గంలోని ఓ రాజకీయ నాయకుడి దగ్గరకు పంచాయతీ వెళ్లినట్లు సమాచారం. దీంతో ఆ నాయకుడు బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సింది పోయి.. ప్రైవేట్ వైద్యులకు వత్తాసు పలికి మీరు అంత డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు..మీరు ఎంత ఇవ్వాలో అంతే ఇవ్వండి నేను వారితో మాట్లాడి నచ్చచెబుతానని హామీ ఇచ్చి పంపాడనే చర్చ జోరుగా సాగుతోంది. ఇది కేవలం ప్రజలను, పలు వైద్యులను నమ్మించడానికి నర్సింగ్ హోం వైద్యుడు ఆడిన బేరం వెనక్కి అనే డ్రామా చర్చకూడా జోరుగా సాగుతోంది. ఇది ఎంత వరకు నిజమన్నది వైద్యులు మృతిరాలి కుటుంబాలకు డబ్బులు చెల్లిస్తామని ఇచ్చిన సమయం వరకు వేచి చూడాల్సిందే మరి.!

## ఉత్తమ రైతుగా కప్పట్రాళ్ల మల్లికార్జున

**- సీబీఐ జేడీ లక్ష్మినారాయణ చేతులమీదుగా అవార్డు**

**దేవనకొండ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**



ఉత్తమ రైతుగా కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన మల్లికార్జున ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని హరిత హోటల్‌లో ముందడుగు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన అన్నదాతకు ఆత్మీయ సత్కారంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన 30 మంది రైతులను వారు సన్మానించారు. ముఖ్య అతిథులుగా సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, సినీ సంగీత ప్రముఖులు ఆర్.పి.పట్నాయక్‌లు పాల్గొని మండలంలోని కప్పట్రాళ్లకు చెందిన ఉత్తమ రైతు మల్లికార్జునకు శాలువా వేసి ప్రశంసా పత్రాన్ని అందించారు. వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబిస్తూ, హార్టికల్చర్‌లో బత్తాయి సాగును విస్తారంగా చేస్తూ మల్లికార్జున తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు తెలిపారు. ఆయనను ఉత్తమ రైతుగా గుర్తించి గతంలో ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశాన్ని కూడా కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ మా గ్రామాన్ని దత్తత తీసుకున్న ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ సహకారంతో సే ట్రీస్ సంస్థ ద్వారా 30 ఎకరాల్లో చీని సాగు చేస్తున్నట్లు చెప్పారు. సమాజానికి అవసరమైన విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ, చీని పంట సాగు చేస్తున్నాని తెలిపారు. ఒక రైతు బిడ్డగా వ్యవసాయాన్ని జీవనాధారంగా చేసుకుని, తోటి రైతులకు సలహాలు, సూచనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తనకు ప్రశంసా అవార్డు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

**- మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు - 50 శాతం సబ్సిడీతో 120 కుట్టు మిషన్లను అందజేత**

**దేవనకొండ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**



అక్షిత స్వచ్ఛంద సంస్థ ద్వారా అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని తెర్నెకల్, బెల్లందొడ్డి, పుల్లాపురం గ్రామాలకు చెందిన మహిళలకు 50 శాతం సబ్సిడీతో దాదాపు 120 కుట్టుమిషన్లను అక్షిత స్వచ్ఛంద సంస్థ ద్వారా పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు చేతులమీదుగా కుట్టు మిషన్లను మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అక్షిత ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు (అంజిస్వామి), ప్రాజెక్టు డైరెక్టర్ మహేష్, రాజశేఖర్‌గౌడ్, బాటమీద చిన్న వెంకప్ప, రాజు పాల్గొన్నారు.

## కొసనాపల్లిలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**



అప్పుల బాధతో ఓ రైతు ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన ఆదివారం వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని కొసనాపల్లి గ్రామానికి చెందిన కురువ రామచంద్రుడు తనకున్న4 ఎకరాల్లో గత ఏడాది మిరపపంట సాగుచేసి తీవ్రంగా నష్టపోయాడు.ఈ ఏడాది ఉల్లిపంటను సాగుచేశాడు.అయితే గత 4 రోజుల కిందట ఉల్లిపంటను కోశాడు.ఉల్లిపంటకు ప్రస్తుతం ధర లేక పడిపోవడంతో,పంటల సాగుకై చేసిన అప్పులు పెరిగి అప్పుల వారి ఒత్తిడితో తీవ్ర మనస్థాపం చెంది ఈనెల11న గురువారం ఆ రైతు తన పొలంలో పురుగుల మందు తాగి ఇంటికి చేరుకున్నాడు.గమనించిన కుటుంబసభ్యులు మెరుగైన చికిత్సకై కర్నూలుకు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక రైతు రామచంద్రుడు(35) ఆదివారం మృతిచెందాడు.మృతునికి భార్య శివలక్ష్మి,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నాడు.అప్పులబాధతో తనువు చాలించిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.ఈ సంఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఫొటో నం. 14 దేవనకొండ 01. అవార్డు అందుకుంటున్న సుధాకర్

## ప్రయివేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్

**దేవనకొండ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**



ప్రయివేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయుడిగా జ్ఞాన సుధ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ ఎంపికయ్యారు. ఈ మేరకు రాయలసీమలోని 8 జిల్లాలకు సంబంధించి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి చేతులమీదుగా ఆదివారం తిరుపతి లో సుధాకర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. అవార్డు గ్రహీత సుధాకర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యాభివృద్ధికి తనవంతుగా కృషి ఎల్లప్పుడూ చేస్తానని చెప్పారు.

## ఈనెల 28 ఓంగోలులో గిరిజన ప్రజాచైతన్యయాత్ర

**- ఎపి గిరిజన ప్రజాసమాఖ్యరాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్**

**నంద్యాల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**



గిరిజన ప్రజా చైతన్యయాత్రలో భాగంగా ఈనెల 28న ఒంగోలు జిల్లాలో అన్ని గిరిజన సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్ తెలిపారు. ఈమేరకు ఆదివారం స్థానిక జిపిఎస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక గిరిజన సంఘ నాయకులు, మేధావులు, టీచర్లు, కర్షకులు ఉద్యమకారులు పాల్గొని చైతన్యయాత్రను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే ఈ యాత్ర మొదలు పెట్టి మూడు జిల్లాలు పూర్తి చేసుకుని నాలుగో రౌండుటేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్యం సిద్ధించి 79సంవత్సరాలు గడిచినా గిరిజనుల బ్రతుకులు ఏమాత్రం మారలేదన్నారు. మనదేశ సంస్కృతిని, నాగరికతను నేటికి కాపాడుకుంటూ ఆ మహోన్నత సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతున్న ఏకైక జాతి గిరిజన జాతి అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు అందరం ఏకమై సంఘటితం కావడానికి మేధావులతో అభిప్రాయసేకరణ భవిష్యత్ కార్యాచరణ కొరకై ఈ రౌండు టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండ, సంఘాలకు అతీతంగా అందరు పాల్గొని గిరిజన హక్కులను కాపాడుకుని భవిష్యత్తు తరానికి భావితరాలకు ఉపయోగపడేలా ఉద్యమించాలని రాజునాయక్ కోరారు.

## కొండమ్మ బావిలో శివలింగాన్ని తాకిన నీరు

**మద్దికెర, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**



మద్దికెరలోని కొండమ్మబావిలో నిల్వ ఉన్న నీరు గత కొద్ది రోజులుగా కురిసిన వర్షానికి నంది విగ్రహాలు నిండి శివలింగాన్ని ఆదివారం నీరు తాకడం జరిగింది. బావిలోనే గంగమ్మ గుడిలో శివుని చెంతకు చేరడంతో గ్రామంలోని భక్తాదులు పూజలు చేస్తున్నారు. ఇలాంటి అరుదైన ఘటన జరగక చాలా సంవత్సరాలు గడిచిందని పూజారులు తెలిపారు.

## గడిగరేవులలో ఇండస్ గుండె ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...**

**గడివేముల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**




మండలంలోని గడిగరేవుల గ్రామంలో ఆదివారం ఇండస్ గుండె ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. డాక్టర్ మురళికృష్ణ గుండెకు సంబంధించిన వ్యాధులకు ఈసీజీ, టూడీ ఈకో పరీక్షలు చేశారు. దాదాపు వంద ఓపీలు వచ్చాయని గైనకాలజిస్టు డాక్టర్ తనూజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండస్ గుండె ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్, గోపాలయ్య, గోవిందరాజులు, వెంకటరమణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెదేపా ప్రభుత్వంలోనే ముస్లింల అభివృద్ధి

**-మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్**

**- షాదీఖాన కాంపౌండ్‌వాల్‌కు భూమి పూజ చేసిన మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**



తెదేపా ప్రభుత్వంలోనే ముస్లింల అభివృద్ధి జరిగిందని మండల తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.పట్టణ సమీపంలోని రామళ్లకోట రోడ్డులో ప్రారంభానికి నోచుకోకుండా ఉన్న షాదీఖానలో మౌలికవసతులు కల్పించాలని ముస్లింలు ఆయనకు విన్నవించారు. ఈ విషయాన్ని మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే స్పందించి ముస్లిం సోదరుల సంక్షేమం కోసం తనవంతు పూర్తి సహాకారం అందిస్తామని చెప్పారన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఆదివారం మాజీ ఎంపిపి షాదీఖాన వద్దకు వెళ్లారు.ఆయనకు ముస్లిం సోదరులు సాదరంగా స్వాగతం పలికి పూలమాల వేసి శాలువతో సనా ్మనించారు.షాదీఖానను ముస్లిం సోదరులతో కలిసి ఆయన పరిశీలించారు.షాదీఖాన చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ముస్లింలతో కలిసి మాజీ ఎంపిపి భూమి పూజ చేశారు.అన్నిరకాల మౌలికవసతులు కల్పించి వాడుకలోకి తీసుకోసా ్తమని హామీ ఇచ్చారు.గత తెదేపా ప్రభుత్వంలోనే ఈ షాదీఖాన నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్రభారతి పాఠశాలలో హిందీ భాషా వేడుకలు

**- హిందీ భాషను ప్రతిఒక్కరూ నేర్చుకోవాలి**

**- పాఠశాల యాజమాన్యం సుబ్బరాయుడు, రాఘవేంద్ర**

**గడివేముల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రవీంద్రభారతి పాఠశాలలో హిందీ భాషా దినోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం సుబ్బరాయుడు, రాఘవేంద్ర అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాజమాన్యం వారు మాట్లాడుతూ హిందీ భాష అని పలకడానికి సులభంగా అందరికీ అర్థమయ్యే భాష హిందీ భాష అని చెప్పారు. ప్రతిఒక్కరు కూడా హిందీ భాషను ప్రోత్సహించాలన్నారు. అనంతరం పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగ పరిషత్‌లో హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించినట్లు చెప్పారు. అప్పటి నుంచి హిందీ దివాస్ వేడుకలు నిర్వహించుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యారాయులిని శాలువా పూలమాలలతో



సన్మానించారు. అనంతరం వివిధ వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే నంద్యాల రావూస్ కాలేజీ హిదీ అధ్యాపకులు ఫరిద్ వితరణ చేసిన హిందీ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టగా పలువురిని అలరించాయి. అనంతరం విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బరాయుడు, రాఘవేంద్ర, పాఠశాల హెచ్ఎం వంశీకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**- రెస్టారెంట్‌లో మద్యం సేవించడానికి అనుమతి లేదు - ఎస్ఐ శివాంజిల్**

**మంత్రాలయం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**

మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో ఉన్న రాఘవేంద్ర రెస్టారెంట్‌లో మంత్రాలయం పోలీసులు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా రెస్టారెంట్‌లో ఉన్న ఆహారాన్ని పరిశీలన చేశారు. రెస్టారెంట్‌లో మద్యం సేవించడానికి అనుమతి లేదని యజమానిని హెచ్చరించారు. అలాగే రెస్టారెంటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే సహించేది లేదన్నారు.



# వర్షము కురిస్తే.. నవనందుల నంద్యాల అబివృద్ధి చూడ ముచ్చట..!

: నాడు.. నేడు.. ఏ ప్రభుత్వం అయిన అబివృద్ధి శూన్యం
: 34వార్డును నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు
: చిన్న పాటి వర్షాలనికే ఇళ్లలోకి వర్షము నీరు..?
: అదికార విపక్షాలు రెండును కక్ష సాదింపే..





**నంద్యాల, సెప్టెంబరు 14, (ప్రభాతవార్తప్రతినిధి :** నవనందులు నంద్యాల నేటికి జిల్లా కేంద్రము అయి కూడా దాదాపు ఐదు సంవత్సరాలు పైబడిన కూడా అబివృద్ధి అనేది ఎక్కడమచ్చుకైన కనిపించదు నాడు వైసిపి నేటి తెలుగు దేశం ప్రభుత్వాలు దొందు దొందే అనే రీతిలో వ్యవహారించడముతో ఇక్కడ చిన్నిపాటి వర్షానికే నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు నానా ఇబ్బందు పడుతున్నారు నవనందుల కోటను మేము డెవలప్ చేశామని వారు కాదు మా ప్రభుత్వం నాడు నేడు చేసిందని గొప్పలు చెపుకోవడము తప్ప ఎవరు ఏమి చేసింది లేదని ప్రజలు అంటున్నారు. వర్షం వస్తే చాలు నంద్యాల ప్రజల అవస్థలు చూడతరమా అనే రీతిలో ఉంటున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సరి అయిన డ్రైనేజిలేక వర్షపు నీటితో పాటు మురికి నీటి ఇళ్లలోకి చేరుతున్నాయి. ముఖ్యంగా నంద్యాల పట్టణంలోని 34వ వార్డు పరిస్థితి కదు దయనీయంగా మారింది. ఇక్కడ ఉన్న వార్డు కౌన్సిలరు నాడు విపక్షం అయితే నేడు స్వపక్షం అయిన కూడా అబివృద్ధి మచ్చుకైన కనరాదు. నంద్యాలలో రోడ్లు, కాలువలు వేయాలంటే బాగా ఉన్న వారి ప్రాంతాలల్లో వేస్తున్నారు. అవసరము ఉన్న చోట వేయడము మాని దనవంతులు ఉన్నా చోట వేయడము ఎంత వరకు సబబు అనే విమర్షలు ఉన్నాయి. ముఖ్యంగా రాణి, మహారాని ఏరియా వద్ద చూస్తే చాలా బాదవేస్తుంది. అలాగే 34 వార్డు పరిస్థితి కడుదయ నీయంగా ఉంది,. ఇక్కడ వార్డు మెంబరు ఉన్న వ్యక్తికౌన్సిల్లో చాలా ఘాటుగా మాట్లాడుతాడు దీనితో గత వైసిపి ప్రభుత్వం ఒక్క పైసా అబివృది చేయలేదు,. తీరా ఇపుడు తెలుగు దేశం వచ్చి కూడా ఏడాది దాటింది కాని ఒక్క పైసా అబివృద్ధి లేదు. ఇక నాల్గు నెలల్లో అతని పదవీ కాలము కూడా పూర్తివుతుంది కాని ఒక్క పని కూడా జరుగ లేదు. అంటే ఇక్కడ ప్రజలు చేసిన పాపము ఏమిటిని అంటున్నారు. అయను గెలిపించడమే వారు చేసిన తప్పునా అనే రీతిలో ఉన్నట్లు ఉందని ప్రజలు అంటున్నారు. గత రెండు రోజుల క్రితము కురిసిన వర్షానికి మురికి నీరు, వర్షము రెండు కలిపి ఇళ్లోకి వెల్లాయి. అక్కడ డ్రైనేజిల్లో పూడిక కూడా తీయ్యాలన్నా కష్టమే 5సంవత్సరాల కాలంలో ఒక్క పైసా ఇక్కడకు మంజూరు కాలేదంటే ఒక చరిత్రనే కనీసము గ్రామాలకు అయిన నిదులు వస్తాయి కాని ఈ వార్డుకు ఒకపైసా విదిల్చలేదంటే ఎలా ఉందో ఇట్లే అర్థము అవుతుంది. వర్షానికి ఇక్కడ కనిపిస్తు దృశ్యాలన్నీ అవార్డుకు చెందినవే అందుకే వర్షము వస్తే నంద్యాల అందాలు చూడతరా అనే రీతిలో ఉన్నాయి..



## సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభలను విజయవంతం చేయండి

**నంద్యాల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**




ఈనెల 17న నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలోని నేషనల్ పిజి కళాశాలలో, ఈనెల 19న డోన్ పట్టణంలో జరిగే మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి సంస్మరణసభలను విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు ఆదివారం విడదుల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 17న జరిగే నంద్యాల సభకు సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యురాలు అక్కినేనివనజ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు డోన్ పట్టణంలో ఈనెల 19న జరిగే సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని వామపక్ష రాజకీయపార్టీల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఇఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, సిపిఐ పట్టన కార్యదర్శి కె.ప్రసాద్, ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్నలు కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయి రాజకీయాల్లో అనర్గళంగా విశ్లేషించి ప్రభుతాంవ్లకు విన్నవించే నాయకుడు సిపిఐ జాతీయప్రధాన కార్యదర్శిగా రెండు సార్లు పార్లమెంటు సభ్యులు గా ఎన్నికై ప్రజాసమస్యలపై గళమెత్తి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పార్లమెంటులో సుధాకరరెడ్డి చర్చించేవారని కొనియాడారు. ఆయనకు నంద్యాల, డోన్ ప్రాంతాలకు చెందిన వారు సుపరిచితులని, తన ఇద్దరు కుమారులను నంద్యాల పట్ణంలోని పుల్లోజిరావు సైనిక స్కూలు నందు చేర్పించి పలు దఫాలుగా నంద్యాల ప్రాంతంలో సందర్శించి ఈ ప్రాంత ప్రజలతో సన్నిహితంగా ఉండే వారన్నారు. డోన్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిపై పోటీ చేసి 30వేల ఓట్లు సాధించుకున్న ఘనత ఆయనకే దక్కుతుదని అన్నారు. సెప్టెంబరు 17న నంద్యాల ఎన్‌జిఓ కాలనీలోని నేషనల్ జూనియర్ కళాశాలలో, డోన్ పట్టణంలో సెప్టెంబరు 19న జరిగే సంస్మరణ సభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కులాలపై చిచ్చుపెట్టే వారిని శిక్షించాలి

**: భక్త కనకదాసు విగ్రహం పై దాడి పిరికి చ్యంపీపీ దంపతులు జూటూరు హేమలత మారయ్య**

**చిప్పగిరి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**



ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, విగ్రహం ధ్వంసం చేయడం కులాలపై చిచ్చుపెట్టే పిరికి చర్య అని చిప్పగిరి ఎంపీపీ దంపతులు డేగులపాడు జూటూరు హేమలత మారయ్యలు పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో భక్త కనకదాసు విగ్రహం పై దాడి జరగడం విచారకరమన్నారు... దాడికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు తుంటరిముక్కలు చేసే ప్రయత్నం లో భాగమన్నారు. ఇలాంటివారిని కఠినంగా శిక్షించి బుద్ధి చెప్పాలన్నారు. వాల్మీకి మహర్షి తోపాటు, అందరి దేవుళ్ళు సమానమే అన్నారు. దేవుళ్ళు వేరు కాదని ఎవరికి నచ్చిన దేవుని వాళ్ళు పూజిస్తారు అన్నారు. కొందరు మత ఘర్షణలకు పాల్పడుతూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకునేందుకు చిచ్చు రేపుతున్నారన్నారు. ఇలాంటి వారి ఆటలకు చరమగీతం పలుకాలని పోలీసు అధికారులను కోరుతున్నట్లు వారు తెలియజేశారు.

## మిద్దెపై నుండి కిందపడి వ్యక్తి మృతి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**



పట్టణంలో కర్ణమయ్యవీదికి చెందిన వాసగిరి రమణమయ్య( 45) అనే వ్యక్తి మిద్దెపై నుండి కాలు జారీ కిందన పడి మృతి చెందారు. శనివారముప్రొద్దుపోయిన పిదప వర్షము కురుస్తుండముతో అయన నివాసముంటున్న ఇల్లు మట్టి మిద్దె కావడముతో పైన కప్పును మూయడానికి వెల్లి తిరిగి వస్తు మెట్ట మీదనుండి కాలు జారి కింద పడి మృతి చెందాడని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు,. ఈయనకు బార్యలు పిల్లలు ఉన్నారు బార్య పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని శవపంచనామచేసి బందువులకు అప్పగించామని యస్ఐ చెప్పారు.

## మెడికల్ విద్యను మాఫీయాగా మారుస్తున్న చంద్రబాబు

**నందికొట్కూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేసి మెడికల్ విద్యను మాఫీయాగా చేస్తున్న దని పీడిఎస్‌యు రాష్ట్ర అధ్య క్షుడు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం స్తానిక డివిజన్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యా లయంలో నంద్యాల జిల్లా పిడిఎస్‌యు సమావేశం జిల్లా అధ్యక్షుడు జునిత్‌బాష అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తు కార్పోరేట్ విద్యా సంస్థలకు చంద్రబాబు తొత్తుగా మారారని వారు విమర్శించారు. రాష్టంలో ఫీజురియంబర్స్‌మెంట్ రూ.6400 కోట్లు పెండింగ్‌లో ఉందని, పీజి విద్యార్థులకు ఫీజు రియంబర్స్ దూరం చేసే జీవో 77ను తక్షణమే రద్దు చేయాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడం కోస 107,108 జీవో రద్దు చేస్తా అని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక జీవోలను రద్దు చేయకుండా మెడికల్ కళశాలను పిపిపి విధానం తీసుకొచ్చి ప్రైవేటీకరణ చేయడం ధారుణమన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్ళలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, జిల్లా కార్యదర్శి కె.ఆది, జిల్లా నాయకులు జగదీష్, శ్యామ్‌నాయక్, సూరి, గణేష్, మహబూబ్ పాల్గొన్నారు.

## మహిళల సమస్యల కోసం.. పోరాటాలకు సిద్ధం కావాలి..

**– ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేకన్‌బీ**

**ఆలూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త;**




మహిళల సమస్యల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేకన్‌బీ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జ్యోతిబసు భవనంలో రత్నమ్మ అధ్యక్షతన అకిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 4వ ఆలూరు మండల మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఐద్వా జెండా ఆవిష్కరణను మహిళా సంఘం సీనియర్ నాయకురాలు రత్నమ్మ ఆవ్కిరించారు. అనంతరం ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేకన్‌బీ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. అంతరిక్షంలోకి వెళ్లే కంప్యూటర్ యుగంలో కూడా మహిళలను చిన్నచూపు చూస్తున్నారని, వంటింటి కుందేలుగా చూస్తున్నారన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఐద్వా అనేక రూపాల్లో ఒత్తిడి తెచ్చినా ఇప్పటివరకు రూపు దాల్చలేదన్నారు. గాంధీ మహాత్ముడు అన్నట్లు అర్ధరాత్రి ఆడది రోడ్డుపై ఒంటరిగా నడిచి ఇంటికి వచ్చినప్పుడు మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్నాడని, కానీ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అయినా స్త్రీ స్వేచ్ఛ స్వతంత్ర్యాలు లేవని, దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు చేయాలని, డ్వాక్రా గ్రూపుల్లో అంతులేని అవినీతి ఉందని, మైక్రో ఫైనాన్స్ కంపెనీలు అధిక వడ్డీల వల్ల మహిళలపై ఒత్తిడి చేయడంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం తీసున్న డబ్బులు మాఫీ చేయాలని, మైక్రో ఫైనాన్స్ ఆగడాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలూరు ప్రాంతంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా అకిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పోరాటాలు చేయాలని కోరారు. అనంతరం ఐద్వా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐద్వా మండల గౌరవాధ్యక్షులుగా రత్నమ్మ, మండల కార్యదర్శిగా సేకన్‌బి, అధ్యక్షురాలిగా రాధమ్మ, ట్రెజరర్‌గా మహేశ్వరి, శ్రీదేవిలతో పాటు మరో 10 మందిని మండల కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు హనుమంతు, సీఐటీయూ జిల్లా నాయకులు నారాయణస్వామి, షాకీర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, 30 మంది మహిళలు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రోత్సవ పుస్తకావిష్కరణ

**చాగలమర్రి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**



చాగలమర్రి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఆదివారం శరన్నవరాత్రోత్సవ మహోత్సవాల పుస్తకావిష్కరణ చేశారు. ఆర్యవైశ్యసభ అధ్యక్షులు ఎం.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శివప్రసాద్, మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 నుంచి వచ్చేనెల 4వరకు దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, ధర్మకర్త లక్ష్మణబాబు, పృధ్వీ, ఐడియా బాబు, బచ్చుశ్రీనివాసులు, వెంకటేశ్వరబాబు, జ్వాలా, నాగేంద్ర, గుప్తాశేఖర్‌లు పాల్గొన్నారు.

## దోమలతో విలవిలలాడుతున్న ప్రజలు

**– పట్టించుకోని అధికారులు**

**రుద్రవరం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**



మండలంలోని పలుగ్రామాల్లో దోమల నివారణ ఫాగింగ్‌సేవలు కొరవడ్డాయి. వివరాల్లోకి వెళితే.. మండలంలోని గ్రామాల్లో రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పలు వీధులు బురదమయమై నీటి నిల్వతో కుంటలుగా దర్శనమిస్తున్నాయి. మురికి కుంటలలో, వీధులలో పేరుకుపోయిన బురదలో దోమలు చేరి ప్రజల రక్తాన్ని పీలుస్తూ వారిని అనారోగ్యానికి గురిచేస్తు న్నాయి. ఇందుకు సంబంధించి అధికారులు మాత్రం దోమల నివారణకు గతంలో ఫాగింగ్ సేవలను మండలంలోని గ్రామాల్లో ప్రతి వీధిలో చేసే వారు. ప్రస్తుతం పాగింగ్‌సేవలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశ్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఫాగింగ్‌సేవలలు అందించి దోమలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## యోగాలో గ్రేడ్I న్యాయ నిర్ణేతలుగా జిల్లావాసులు

**కర్నూలు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి :**



యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హర్యానా వేదికగా ఆదివారం నిర్వహించిన ఆన్లైన్ గ్రేడ్1 న్యాయనిర్ణేతల పరీక్షల్లో కర్నూలు జిల్లావాసులు డా.ఎన్ ముంతాజ్ బేగం, కురువ మునిస్వామిలు పాల్గొని అర్హత సాధించినట్లు సాధించినట్లు రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ దండూ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో తాము జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచామని తెలిపారు. ముంతాజ్ బేగం, ముని స్వామిలు అర్హత సాధించడం పట్ల జిల్లా యోగా సంఘం అధ్యక్షులు అవినాష్ శెట్టి, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు సాయిక్రిష్ణ, శశిధర్, శ్రీనివాసులు, విజయ్ కుమార్లు హర్షం వ్యక్తం చేశారు.

## అపరిశుభ్రం ఎక్కడున్న యుద్ధప్రాతిపదికన శుభ్రం

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**



పట్టణంలో ఎక్కడ అపరిశుబ్రంగా ఉన్న యుద్ధప్రాతిపదికన అక్కడికి వెళ్లి శుబ్రము చేయడము జరుతుందని ఈఓ ప్రకాశ్‌నాయుడు చెప్పారు. అందులో బాగంగా గుద్దేటి వీదిలో ఉన్న కోనేరు వద్ద చాలా కాలం నుండి అపరి శుబ్రం ఉందని అవీదికి చెందిన వారు శనివారము సాయంత్రం పిర్యాదు చేయగా అదివారము ఉదయమే అవీదికి చెందిన ప్రజలందరిని పోగు చేసి అక్కడున్న మురికి తొలగించడము జరిగిందని చెప్పారు.

## పేద ప్రజల హృదయాలలో.. చిరస్థాయిగా నిలిచిన సురవరం

**పత్తికొండ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**




పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నేత కామ్రెడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సిపిఐ నేతలు పి.రామచంద్రయ్య, బి.గిడ్డయ్య తెలిపారు. ఆదివారం స్తానిక శ్రీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం లో కమ్యూనిస్టు దిగ్గజం మాజీ ఎం.పి. కామ్రేడ్.సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభను కారుమంచి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. సురవరం పేద ప్రజల కోసం పోరాడి అంచలంచలుగా జాతీయ స్థాయికి ఎదిగిన నేత అని వారు కొనియాడారు. కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం భూమిలేని నిరుపేదలకు భూ పోరాటాల ద్వారా అలూరు నియోజకవర్గం మొలగవల్లిలో 1100 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు రంగారెడ్డి, శ్రీరాములు, తెదేపా నాయకులు అలంకొండ నబి, కడవల సుధాకర్, తిరుపాల్, గురుస్వామి, అశోక్‌కుమార్, వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, సోమశేఖర్, శ్రీరంగడు, కారం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు క్రాంతి నాయుడు, నాగార్జున, ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ, లక్ష్మణస్వామి, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు వెంకటరాముడు, నాగరాజు, వివిధ మండలాల నాయకులు నబిరసూల్, రాజాసాహెబ్, మద్దిలేటి, పంపనగౌడ్, నాగేంద్రయ్య, రామాంజ నేయులు, మండల నాయకులు సుల్తాన్, నాగరాజు, రవి, మోహన్ పాల్గొన్నారు

## ఘనంగా శిలువ విజయోత్సవ పండగ

**– రెవరెండ్ ఫాదర్ గొడుగునూరు ప్రవీణ్**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**





పరిశుద్ధ శిలువ విజయోత్సవ పండగ వేడుకలను ఆదివారం పట్టణంలోని మండిగిరి బాలయేసు చర్చిలో ఘనంగా నిర్వహించారు. విచారణ గురువు డీన్ ఫాదర్ గొడుగునూరు ప్రవీణ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో దివ్య బలిపూజను సమర్పించారు. క్రైస్తవత్వం లో శిలువ గుర్తు లేనిదే మానవ మనుగడ అసాధ్యమన్నారు. రోమన్ సామ్రాజ్య క్రైస్తవులకు పునాది వేసింది ఒక్క శిలువ గుర్తేనని పేర్కొన్నారు. శిలువకు అత్యధిక ప్రాధాన్యత, పవిత్రత ఉందన్నారు. క్రీస్తు ప్రభు కూడా శిలువలో మృతిచెందాడన్నారు. క్రీస్తు శిలువ ద్వారానే రక్షణ, శాంతి, సమాధానం లభిస్తుందన్నారు. గురువు రక్తానికి గుర్తుగా ఎర్రని వస్త్రాలను ధరించి పూజను సమర్పించారు. ప్రపంచ మానవాళికి క్రీస్తు శిలువ ఆధర్మ ప్రాయమన్నారు. కన్యస్త్రీలు, క్రైస్తవులు, యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్థంబాలు ఏర్పాటు

**పత్తికొండ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**



పట్టణంలోని లక్ష్మీనగరులో ఎంతో కాలంగా విద్యుత్ లోఓల్టేజితో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎమ్మెల్యే దృష్టికి పోవడంతో ఆయన నూతన విద్యుత్ స్థంబాలు వేయాలని ఆదేశించారు. దీంతో ఆదివారం లక్ష్మీనగరులో విద్యుత్ ఎఈ మహేశ్వరెడ్డి, సిబ్బంది నూతన విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులు చేపట్టి సమస్యను పరిష్కారించారు. ఎమ్మెల్యే చొరవ చూపడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి

**– డీఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, అధ్యక్షులు బిసి నాగరాజు**

**– ఘనంగా రాష్ట్రస్థాయి డీఈఎఫ్ కార్యవర్గ సమావేశం**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ;**



దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని డీఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, అధ్యక్షులు బిసి నాగరాజు అన్నారు. ఆదివారం ఆదోని పట్టణంలోని శ్రీ అనంత మంగళ ఆంజనేయస్వామి దేవస్థానంలో రాష్ట్రస్థాయి డీఈఎఫ్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు బీసీ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర డీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్, ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్‌లు పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై, ఇబ్బందులపై డీఈఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు సంక్షేమాభివృద్ధికై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల హక్కుల సాధనకై, వారి ఆత్మగౌరవానికై ఎప్పటికీ వెన్నంటి ఉంటామన్నారు. అవసరమైతే వారి సామాజికాభివృద్ధి కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దగ్గరికి వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు బీసీ నాగరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దివ్యాంగుల పెన్షన్ల, ఇంటి పట్టాలు, బ్యాక్ లాగ్ పోస్టులు, కార్పొరేషన్ రుణాలు, మౌలిక సదుపాయాలు, ఉపకరణ పరికరాల కోసం అమరావతి రాజధాని వేదికగా విస్తృత పోరాటాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి డీఈఎఫ్ కార్యవర్గాన్ని విస్తరించారు. నూతన కార్యవర్గ విస్తరణలో భాగంగా మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు గౌరవాధ్యక్షులుగా, బీసీ నాగరాజు అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షులుగా కమతం వెంకటేష్, బంకు శ్రీరాములు, కురువ వాసుదేవుడు, బోయ ఉరుకుదమ్మ, ప్రధాన కార్యదర్శులుగా ఎం.శివశంకర్, కురువ ఈరన్న, బండారు ప్రసన్నరాణి, ఈడిగ బాలకుళ్లాయమ్మ, పిక్కిలి వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు గాడి రామాంజనేయులు, సీసీ తిప్పన్న, కోశాధికారిగా జి.ఆదిశేషయ్య, బచ్చల రామకిషోర్ గౌరవ సలహాదారుడు, సి.తిరుపతయ్య కార్యనిర్వహఖ కార్యదర్శి, బి.రాజు, కార్యనిర్వాహక కార్యదర్శితో పాటు కార్యవర్గ సభ్యులను జి.వీరశేఖర్, కె.వీరాంజనేయులు, వి.హనుమంతప్ప, విశ్వనాథ్, బి.రామాంజనేయులు, జి.సుంకన్న, ఉప్పర వీరేష్, మంగలి వీరేశమ్మ, టి.మమేష్‌బాబు, బెస్త రాజన్నలను ఎన్నుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ మండలాల డీఈఎఫ్ కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బావిని పరిశుభ్రంగా ఉంచుకుందాం..

**– సర్పంచ్ శివరాం**

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని రెడ్డివెంగన్న బావి గతంలో పాడుబడిపోయిన బావిని మళ్లీ వాడుకలోకి తెచ్చి బావిలోని నీటిని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మండల కేంద్రంలోని ప్రజలందరిపై ఉందని సర్పంచ్ శివరాముడు తెలిపారు. బావిలో బ్లీచింగ్ పౌడర్ వేసి నీటిని శుభ్రం చేస్తున్నామని ఈబావిలో వాడిపోయిన పూలు, చెత్తచేదారం వేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రధాన రహదారి పక్కన నివసించే ప్రజలు చెత్తచేదారం రోడ్డుమీద వేయరాదని మన గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు అనారోగ్యబారీనపడకుండా ఉంటారని చెత్తచేదారం వేయడం వల్ల దోమలు అధికమయి ప్రజలు జ్వరాలబారీనపడతారని చెత్తను చెత్తబుట్టలో వేయాలి తప్ప రోడ్డుమీద వేయరాదని సర్పంచ్ శివరాముడు ప్రజలను కోరారు.

**CHANGE OF NAME**

Old Name. SHAIK SABIYA. New Name.Appibaigari Sabiya. W/0 Shaik Mohammed Riyaz Ahamad. Address. H.no 18-146(3),Shair Ahmed street,velugodu,(post) Nandyal (D.T),518533, Andhra Pradesh.

I have changed my name as Appibaigari Sabiya(new name), w/o Shaik Mohammed Riyaz Ahamad. Here after my name is know as Appibaigari Sabiya (new name) w/o Shaik Mohammed Riyaz Ahamad.

# బడులకు.. భద్రతెంతా..?

- ఊడుతున్న పాఠశాలల పైకప్పు.. విద్యార్థులకు పొంచిఉన్న ముప్పు..
- బిక్కు..బిక్కుమంటున్న విద్యార్థులు..
- ఇక వానకాలం చదువులే..శిథిలావస్తులో భవనాలు..





**కోసిగి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** ప్రస్తుతం ఉన్న బడులకు భద్రత కరువైంది.. కారణం పాఠశాలల్లో పైకప్పులన్నీ కూడా ఊడి పడుతున్నాయి.. పాఠశాలల భవనాలుపూర్తిగా శిథిలావస్తుకు చేరడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.. దీంతో పలు పాఠశాలల్లో పైకప్పులు ఊడిపోయాయి..
విద్యార్థులకు ముప్పు పొంచి ఉంది.. అయి నా ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో బడులను బలోపేతం చేయాలని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఎంతో ప్రయాసపడుతుంటే కోసిగి మండలంలో మాత్రం అది ఆచరణకు నోచుకోవడం లేదని చెప్పవచ్చు..కోసిగి మండలంలో పలు పాఠశాలలు శిథిలాస్తుకు చేరడంతో పైకప్పుల పెచ్చులు ఊడిపడిపోతున్నాయి..బడి ఉన్న సమయంలోఅవి కిందికి పడితే విద్యార్థుల పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు వాపోతున్నారు..విద్యార్థులు మాత్రం బిక్కుబిక్కుమంటూ పాఠశాలలకువెళ్లాల్సి వస్తోంది..దీంతో పాతకాలం నాటి సామెత గుర్తుకు వస్తుంది..వానకాలం చదువులుగా మారినట్లు చెప్పుతున్నారు..ఇకవిషయానికొస్తే..
కోసిగి మండలంలోని ఎస్.కొట్టాల అనే గ్రామంలో ఒకే ఒక ప్రభుత్వ పాఠశాల భవనంలో 1 నుండి 5 తరగతులుఉన్నాయి..ఈ పాఠశాలకు సంబందించి ఒకే ఉపాధ్యాయుడు చదువు చెప్పుతుండగా ఇటీవల పాఠశాలలో ఉన్న పైకప్పు సిమెంటుపెచ్చులు ఊడిపడిపోయాయి..అయితే ఆ సమయంలో విద్యార్థులు తరగతి గదుల్లో లేని కారణంగా ముప్పు తప్పింది.. అలాగేచిర్తనకల్లు గ్రామంలో ఉన్న అప్‌గ్రేడ్ పాఠశాల భవనంలోని పైకప్పు సిమెంటు పెచ్చులు ఊడి పడిపోయాయి..ఉదయం బడికి వచ్చిన విద్యార్థులు పాఠశాల గదుల్లోకి వెళ్లక పాఠశాల ముందే తమ పుస్తకాల సంచులతో నిరసన వ్యక్తం చేసారు..అంతేకాక అక్కడికి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేసి తమ పిల్లలను తరగతి గదుల్లోకి పంపమని, ఏదైన జరుగరానిది జరిగితే ఎవరుబాధ్యత వహిస్తారని అందుకే తమ పిల్లలకు బయటనే చదువులు చెప్పాలని బడి బయటే కూర్చోబెట్టారు..సుమారు 385 మంది ఉన్న ఈ పాఠశాలకు భద్రత కరువైందని చెప్పవచ్చు..రాత్రి సమయంలో పెచ్చులు ఊడి పోవడంతో పెను ప్రమాదం నుండి తమపిల్లలు బయటపడ్డారని తల్లిదండ్రులు కాస్తా ఊపిరి పీల్చుకున్నారు..గతంలో ఎప్పుడో నిర్మించిన ఈ బడుల భవనాలు గురించి విద్యాదికారులు పట్టించుకుని వాటిని మరమ్మత్తులు చేపట్టి విద్యార్థులను సంరక్షించాల్సి ఉంది.. అయితే కోసిగి మండలంలో ఇంకాఈలాంటి శిదిలావస్తు పాఠశాలలు ఎన్నో ఉన్నాయి.. వీటినన్నింటిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని బాగు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు..

# నేషనల్ హైవే రహదారి.. మందు బాబులకు అడ్డా..!?

- : రోడ్డుపై త్రాగి పడవేసిన మద్యం సీసాలు దర్శనం
- : వాహనదారులకు ఇబ్బంది కరంగా మారిన నేషనల్ హైవే
- : రాత్రివేళ సమయంలో విచ్చలవిడిగా మద్యం బాబుల వీరంగం





**ఆత్మకూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** కర్నూలు – గుంటూరు జాతీయ రహదారిపై విచ్చలవిడిగా మందు బాబులకు అడ్డగా మారిందని చెప్పవచ్చు. ఆదా మరిచి రోడ్డుపై చెప్పులు లేకుండా రాత్రి వేళ సమయంలో వెళ్తే పగిలిన గాజు పెంకలు, త్రాగి పడవేసిన మద్యం సీసాలు దర్శనం ఇస్తాయి. ఆత్మకూరు ప్రాంతంలోని కరివేన నుంచి ప్రారంభమయే నేషనల్ హైవే రహదారిపై మద్యం బాటిలు దర్శనం ఇస్తున్నాయి. ఒకవైపు పోలీసులు రాత్రిపవలు శాంతి భద్రతలపై పర్యవేక్షణ చేస్తున్నప్పటికి అధికారుల కన్నులు కప్పి మద్యం బాబులు రాత్రివేళ సమయంలో విచ్చలవిడిగా నేషనల్ రహదారిపై మద్యం మత్తులో వీరంగం చేస్తున్నారు. ఒకవైపు నేషనల్ హైవే రోడ్డు పనులు కొనసాగుతుంటే మరోవైపు మద్యం బాబులకు ఈ రహదారి నిలయంగా మారిందని చెప్పవచ్చు. నేషనల్ హైవే రాకపై బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడుతున్న ప్రదేశాలలో మద్యం బాబులకు అడ్డగా మారిందని చెప్పవచ్చు. రాత్రివేళ సమయంలో పోలీసులు శాంతి భద్రతల పర్యవేక్షణపై రాత్రి సమయంలో గస్తీపడుతున్న నేపథ్యంలో మరోవైపు కర్నూలు – గుంటూరు జాతీయ రహదారిపై తరుచుగా మద్యం బాబులు అర్ధరాత్రి వరకు నేషనల్ హైవే రోడ్డుపైన దర్శనం ఇస్తుండడం మరో విశేషం. కొన్ని ప్రదేశాలలో మద్యం బాబులకు రహస్య అడ్డగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. నేషనల్ హైవే రాకతో మద్యం బాబులు చేసిన వీరంగానికి వాహనదారులకు ప్రయాణికులకు తెల్లవారుజామున వాకింగ్ వెళ్లే పట్టణ ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదంగా నేషనల్ హైవే నిలిచిందని చెప్పవచ్చు. రహదారిపై పగిలిన గాజు సీసాలు అధికంగా దర్శనం ఇస్తున్నాయి. ఈ హైవేపై పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నప్పటికి మద్యం బాబులు అర్ధరాత్రి సమయంలో నేషనల్ హైవేపై మద్యం సేవించి త్రాగిని బాటిలు పగలకొట్టి ఆ గాజు పెంకలు రహదారిపై విచ్చలవిడిగా పాడి వేయడం జరుగుతుంది. ఇలా మద్యం సేవించి నేషనల్ హైవే రోడ్డుపై వీరంగం చేస్తే వాహనదారులకు, ప్రయాణికులకు దారి దోపిడి జరిగే అవకాశం, ఘర్షణ వావరణం, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైన నేషనల్ హైవే అడ్డగా మారీన మందు బాబులపై తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు.

## భారీగా బెల్లం ఊట ధ్వంసం, సారాయి సీజ్



**నందికొట్కూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని నీలిషికారి పేటలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డెన్‌సర్చ్ నిర్వహించి భారీగా బెల్లం ఊట ధ్వంసం చేసి సారా సీజ్ చేసినట్లు పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన ఈ దాడులలో షికారి విజయ్ అనే వ్యక్తి తన ఇంటి ముందు నాటుసారా తయారు చేస్తు పోలీసులను చూచి పారిపోయాడన్నారు. అక్కడ తనిఖీలు చేయగా రెండు బిందెలలో 20 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి మూడు డ్రమ్ములలో సారాయి తయారికి సిద్ధం చేసిన దాదాపు 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సి.ఐ. తెలిపారు. అలాగే పారిపోయిన షికారి విజయ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డిపిఆర్ఓగా మల్లి మల్లికార్జునయ్య



**నంద్యాల, సెప్టెంబరు 14, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లా సమాచారశాఖ అదికారిగా మల్లి మల్లికార్జునయ్యను నియమిస్తు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేయడముగా అయన అదివారము బాద్యతలు చేపట్టారు. గతంలో ఈయన ఇక్కడ విదులు నిర్వహిస్తు అన్నమయ్య జిల్లా రాయచోటకి బదలీ అయ్యారు అయితే అక్కడ పదోన్నతి పొందగా తిరిగి నంద్యాల డిపిఆర్ఓ బదలీపై రావడము జరిగింది. దీనితో అదివారము అయన బాద్యతలు చేపట్టారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్సు కార్యక్రమం



**నంద్యాల, సెప్టెంబరు 14, ప్రభాతవార్తప్రతినిధి :** ఈనెల 15వ తేది అంటే నేడు నంద్యాల కలెక్టరు కారాల యంలో గ్రీవెన్సు కార్యాక్రము నిర్వహిస్తున్నట్లు కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారము ఉదయము ఈకార్యక్రమము కలెక్టరు కార్యాలయంలోనే కాకుండా అన్ని డివిజన్. నియోజక వర్గం, మండల, కేంద్రాలకేంద్రాలు నిర్వహించడము జరుగుతుందని చెప్పారు. జిల్లా కేంద్రులోజరిగే కార్యక్రమానికి జిల్లాలో అన్ని శాఖాదికారులు తప్పక హాజరు కావాలని అమె చెప్పారు.

## మహిళా సాధికార సదస్సులో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తిరుపతిలో ఆదివారం జరిగిన తొలి జాతీయ మహిళా సాధికార సదస్సులో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. మహిళా ప్రజా ప్రతినిధులకు ఎదురవుతున్న ఇబ్బందులు, సవాళ్ళను అదిగమించడంలో మహిళా సాధికారక పాత్రపై ఆమె చర్చించారు. మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నినాదాలకే పరిమితం కాకుండా ప్రతిస్థాయిలో మహిళా నాయకత్వం ప్రతిఫలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు.

## నూతన ఎస్పీ సునీల్ షేరాన్‌ను కలిసిన ఆళ్లగడ్డ డిఎస్పీ

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునీల్ షేరాన్‌ను ఆదివారం ఎస్పీ కార్యాలయంలో ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్, రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, మొక్కను ఎస్పీకి అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## కార్డెన్ సెర్చ్‌లో 35 ద్విచక్ర వాహనాలు సీజ్..

- : పట్టణంలోని ఏకల్యవనగర్‌లో అనుమానిత ఇళ్లలో సోదాలు
- : జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ ఆదేశాలతో దాడులు
- : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు : అర్బన్ సిఐ రాము



**ఆత్మకూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాగతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఏకలవ్యనగర్‌లో నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ ఆదేశాలతో అనుమనిత ఇళ్ళలో సొదాలు నిర్వహించి సరైన రికార్డులు లేని 35 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో ఆసాంఘిక శక్తులకు కొమ్ము కాస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్సు, ఇన్సురెన్సు, హెల్మెంట్ ధరించి వాహనలు నడపాలని సూచించారు. సరైన రికార్డులు చూపిస్తే ద్విచక్ర వాహన దారులకు ఇచ్చే విదంగా చొరవ తీసుకుంటామని అన్నారు. ప్రతి వారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో దాడులు కొనసాగిస్తామని తెలిపారు. నాటుసారా, బెల్టుషాప్‌లు మత్తు పదార్థలు అక్రమ వ్యాపారులకు కొమ్ముకాసే వారిపై పోలీసులకు సమాచారం అందించే విదంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఏవైన సమస్యలుంటే చిన్న చిన్న విషయాలకు ఘర్షణ వాతవరణం తలెత్తకుండా పోలీసుల దగ్గరకు వస్తే ఆ సమస్యలను సమరస్యంగా పరిష్కరిస్తామని వివరించారు. కార్డెన్ సెర్చ్‌లో ఆత్మకూరు పట్టణంలో ఏకలవ్యనగర్‌లో జరిగిన పలు సోదాలలో ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం జరిగిందని వివరించారు. ఈ దాడులో ఆత్మకూరు ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, ధనుంజయరెడ్డి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని.. తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- వైద్యులు లేక పోవడంపై ఆగ్రహం
- జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేస్తా



**నందికొట్కూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ని ఆదివారం నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అకస్మిక తనిఖీ చేశారు. 11 గంటలు దాటిన డాక్టర్లు రాకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తు అటెండెన్స్ రిజిష్టర్ పరిశీలించి విధులలో 5మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక్కరే ఉండడంతో నలుగురు డాక్టర్లకు అప్సెంట్ వేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు కావడంతో నిత్యం ఎంతో మంది వైద్యం కోసం వస్తారని విధులలో ఉండాల్సిన డాక్టర్లు రాక పోతే ఎలా అని, ప్రజల నుండి ఫిర్యాదులు సైతం వస్తున్నాయని ఎమ్మెల్యే మండిపడ్డారు. దీనిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తానని వారికి షోకాజ్ ఇవ్వడం జరుగుతందన్నారు. అనంతరం వార్డులలో పర్యటించి రోగుల మంచాలపై వారు తెచ్చుకున్న బెడ్‌షీట్లు పరుచుకోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేస్తు మంచాలపై ఆస్పత్రి బెడ్‌షీట్లు వేయాలికదా ఏమయ్యాయని విధులలో ఉన్న డాక్టరును ప్రశ్నించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, రోగుల పట్ల శ్రద్ధ చూపి మంచి వైద్య సేవలు అంధించాలని, ప్రస్తుతం సీజినల్ వ్యాధులు ప్రభలు తున్నాయని వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని, ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అంధించాలని ఎమ్మెల్యే సూచించారు.

## జర్నలిజంతో.. మెరుగైన సమాజం




: కర్నూలు నగరంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులు

**కర్నూలు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** నాణ్యమైన జర్నలిజంతోనే మెరుగైన సమాజం సాధ్యమోతుందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్నారు. ఈ మేరకు కర్నూలు జిల్లా కేంద్రంలోని మోర్య ఇన్ హోటల్ లోని పరిణయ ఫంక్షన్ హాలులో సీఆర్ మీడియా సహకారంతో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన జర్నలిస్టుల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కర్నూలు ఎంపీ జర్నలిస్టుల నుద్దేశించి మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు రక్షణ లేదని, విమర్శనాత్మక వార్తలు రాసేందుకు భయపడేవారన్నారు. అంటే గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఏ పాటి రక్షణ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. జర్నలిజం చాలా గొప్పదని, ప్రతిరోజు జర్నలిస్టులతోనే నా జర్నీ ఉంటుందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు తెనాలి, మార్కాపురం, కర్నూలు ప్రాంతాల్లో ఈ శిక్షణ తరగతులు దిగ్విజయంగా జరిగాయన్నారు. జాతియోద్యమ కాలం నాటి జర్నలిజానికి, ప్రస్తుత జర్నలిజానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కథనాలు రాసి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రతి జర్నలిస్టు నిత్యం సమాజాన్ని అధ్యయనం చేసినప్పుడే మరింత నైపుణ్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందుతు న్నాయా ?, లేదా ? అనే కోణంలో కథనాలు రాసినప్పుడే మన వృత్తికి న్యాయం చేసిన వరమోతామని చెప్పారు.

సోషల్ మీడియా విస్తరించిన నేపథ్యంలో పాఠకుడిని చదివించేలా రాజకీయ, నేర వార్తలు రాయాలని ఏపయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ. సుబ్బారావు అన్నారు. ఒక నేర ఘటన జరిగిన తీరును అందరు రాస్తారు. కానీ ఘటనకు గల కారణాలను మానవీయ కోణంలో రాస్తేనే పాఠకులు చదివేందుకు ఆసక్తి చూపుతారు. మనం కక్ష పూరిత వార్తలు రాయడం వృత్తి ధర్మం కాదన్నారు. లీగల్ వార్తలను చాలా జాగ్రత్తగా రాయాలని సూచించారు. పత్రికలకు చెడ్డపేరు తెచ్చే వార్తలను దూరంగా ఉంచాలి. భవిష్యత్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వక్తలు, ఎంపీ బస్తపాటి నాగరాజుకు, జిల్లా అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, ఐ అండ్ పఆర్ డీడీ జయమ్మ లకు శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లు మెటీరియల్ ఆందజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ. నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు వెంకట సుబ్బయ్య, నాగరాజు, గౌరవ సలహాదారు వైవీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి అందాల మధ్య భక్తులను ఆకట్టుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం



**రుద్రవరం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త** రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీప్రాంతంలో కొన్ని వందల సంవత్సరాల క్రితం వెలసి భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంమై వెలసి నిత్యం గంగమ్మ తల్లి భూమి పొరలను చీల్చుకుని పొంగుతూ పారుతూ ఉన్న ఆలయం ఉందంటే నమ్మశక్యం కాని విషయం అనుకుంటారు. అలా అనుకుంటే పొరబాటే. అలాంటిదేవాలయం శ్రీదొర్వ్రిచెంచులక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నల్లమల ప్రకృతి అందాల మధ్య వెలసి ఉన్నది. అలాంటి దేవాలయం గత కొన్ని వందల సంత్సరాల క్రిందట ఇక్కడ వెలసింది. ఆ దేవాలయంలో వెలసిన దొర్వ్రి చెంచులక్ష్మీనరసింహ స్వామి వారిని పూర్వం ఎంతో మంది రాజులు దర్శించి సేదతీరేవారు. అలాంటి వారిలో కాకతీయరాజు ప్రతాపరుద్రుడు ఒకరు. అలాంటి దేవాలయం శిథిలావస్థకు చేరడంతో రుద్రవరంలోని కొందరు భక్తులు అయినటువంటి గాంతిబండలశ్రీను, గాంతిబండలసురేష్, మొలకగురుప్రసాద్, కానాల ఈడిగె నరసింహులు, ట్రెజరీ, ఇంకా మరి కొందరు కలిసి ఎంతో చరిత్ర కలిగిన దేవాలయాన్ని జీర్ణోద్దరణకు ముందుక వచ్చి దినదినాభివృద్ధి చేస్తూ



మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు ఎంతో కష్టించి శ్రమించారు. దేవాలయంపై సుప్రసిద్ధమైన శిల్పాలంకరణతో దేవాలయాన్ని దేవాలయ ప్రాంగణాన్ని నల్లమల ప్రకృతి అందాల మధ్య భక్తులకు కనువిందుగా శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య ఆలయ జీర్ణోద్దరణ కార్యక్రమాన్ని చేపట్టి శోభాయమానంగా రూపు దిద్దారు. ఈదేవాలయంలో నిత్యం వైకుంఠద్వారంలో దొర్వ్రిచెంచులక్ష్మీనరసింహ స్వామి దర్శనమిస్తూ కొలిచిన వారికి కొంగుబంగారమై కోరిన కోరికలు నెరవేరుస్తారని భక్తుల నమ్మకం. స్వామి వారి గర్భాలయం ముందు భాగంలో నిత్యం భూభాగ గర్భంలో నుంచి పొంగుతూ గంగనీరు పారుతున్న కోనేరులో స్నానమాచరించిన యెడల గత జన్మలోని పాపాలు కూడ సర్వం తొలగిపోయి పుణ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. దేవాలయం రుద్రవరం సమీపంలో వెలసి ఉండటం రుద్రవరం మండలంలోని గ్రామాల్లోని ప్రజలు ఎంతో అదృష్టవంతులని పలువురు పేర్కొంటున్నారు. ఈ దేవాలయంలో గతంలో శుభకార్యాలు ఎక్కువగా జరిగేవి. అభివృద్ధి చెందుతూ కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే స్వామిగా భక్తులు భావిస్తున్న ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని ఆలయకమిటీ సభ్యులు కోరుతున్నారు.

## న్యూస్ పేపర్ చదివిన తరవాతే.. తన దినచర్య మొదలవుతుంది

: ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి రోజు న్యూస్ పేపర్ చదివిన తరువాతనే తన దినచర్య మొదలవు తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలోని మోర్య ఇన్ లో గల పరిణయ ఫంక్షన్ హాల్ లో సీ.ఆర్ అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు గ్రామీణ విలేకరులకు నిర్వహించిన పునశ్చరణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పునశ్చరణ తరగతుల్లో పాల్గొన్న విలేకరులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్లను అందజేశారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాటుడుతూ ఉదయం లేవగానే న్యూస్ పేపర్లను చదువుతానని, వాటిలో వచ్చే ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తానన్నారు... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారదులాంటి వారన్ని ..తమ వార్తల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చెర వేయడంలో, అలాగే ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకుపోవడంలో జర్నలిస్టుల కృషి వెలకట్టలేనిదన్నారు... నిజ నిజాలు తెలుసుకున్న తరవాతే వార్తలను ప్రచురించాలన్న ఆయన...జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు...ఈ కార్యాక్రమంలో సీ.ఆర్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏఎస్పీ హుస్సేన్ పీరా , సమాచార శాఖ డీ.డీ జయమ్మ, ఐజేయూ జాతీయ సభ్యుడు నాగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు గోరంట్ల కొండప్ప మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు...

## ముగిసిన పథాలజి స్టేట్ కాన్ఫరెన్స్

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** విజయవంతంగా ముగిసిన పథాలజి స్టేట్ కాన్ఫరెన్స్.. కర్నూల్ మెడికల్ కాలేజీ యందు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పెథాలజీ విభాగపు రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతంగా ముగిసిందని ఈ సదస్సుకు రాష్ట్రస్థాయిలో వివిధ మెడికల్ కళాశాల నుండి 612 మంది వైద్యులు హాజరయ్యారని వీరిలో దాదాపు 50 మందికి పైగా ప్రొఫెసర్ లు,75 అసోసియేట్స్,150 అసిస్టెంట్స్ పైగా ప్రొఫెసర్140 పీజీ వైద్యులు 300 మందికి పైగా ఈ సదస్సు కి హాజరు అయ్యారని పథాలజీ విభాగాదిపతి స్టేట్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డా. బాలీశ్వరి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ యందు నూరుకు పైగా 140 ఈ పోస్టర్స్, 100 ప్రిఫర్డ్ పేపర్స్ 14 పి.జి అవార్డు పెపర్స్,24 స్టాఫ్ అవార్డు పెపర్స్ జరిగాయని అన్నారు. ఈ సదస్సు యందు పలమనరి మీడియాస్టీనల్స్ లీజన్స్, ఇమ్యూనో ఫ్లూరిసైన్సెస్ టెక్నిక్స్, డయాగ్నోస్టిక్ ఇంటర్ ప్రిటేషన్స్ ఆఫ్ రీనల్ బియాప్సి, బుల్లొస్ డేర్మటోసిస్ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది అని వివిధ కళాశాలల సీనియర్ ప్రొఫెసర్లు పి.జి వైద్యులకి వివరంగా తెలియజేశారు అని తెలిపారు. మూడు రోజుల సదస్సు వలన అనేక లేటెస్ట్ అప్డేట్స్ కాన్ఫరెన్స్ కు హాజరైన వారికి తెలిశాయని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కాన్ఫరెన్స్ పూర్తి సహాకారాలు గౌరవ ప్రిన్సిపాల్ గారికి ఐఎపిఎం పెద్దలకి సభ్యులకి రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన పెథలజి విభాగాధిపతులకు ప్రొఫెసర్స్ కు అసోసియేట్, అసిస్టెంట్స్, పీజీలకు, నిర్వహణలో సహకరించిన వివిధ సంస్థలకు వారు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు...

## మంగళవారం మార్కెట్ యార్డుకు సెలవు



**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్ కమిటి, కర్నూలుకు తేది: 14.09. 2025న జిల్లా జాయింట్ కలెక్టర్ డా,, బి. నవ్య ఆధ్యర్యం లో మార్క్‌ఫెడ్ వారు కొనుగోలు చేసిన ఉల్లిగడ్డలను బహిరంగ వేలము నిర్వహించగా వేలము నందు హోల్సేల్, రీటైల్ వ్యాపారస్తులు పాల్గొని 700 మెట్రిక్ టన్నులు ఉల్లిగడ్డలను కొనుగోలు చేశారు. వేలము నందు క్వింటకు రూ.30 నుండి రూ. 900 వరకు ధర పలికినది. తేది: 13.09.2025 మరియు తేది: 14.09.2025న నిర్విహించిన వేలములో మొత్తం 1500 మెట్రిక్ టన్నులు ఉల్లిగడ్డలను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయడమేమనగా, సోమవారము అనగా తేది: 15.09.2025న యార్డుకు ఉల్లిగడ్డలు ఎక్కువగా వచ్చు అవకాశం ఉన్నందున 16.09.2025 తేది మంగళవారము యార్డు నందు ఉల్లిగడ్డల క్రయవిక్రయాలు జరగవని తెలియజేయడమైనది. రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయునది ఏమనగా, కర్నూలు రైతులు పండించిన ఉల్లిగడ్డలను ప్రభుత్వం ప్రకటించిన క్వింటం రూ. 1,200/ మద్దతు ధర తాడిపల్లి గూడెం మార్కెట్ నందు కూడా అమ్ముకోవచ్చునని తెలియజేశారు. మార్కెట్ యార్డు నందు ఉన్న కమీషన్ ఏజెంట్లకు తెలియజేయడమేనగా, కొందరు కమీషన్ ఏజెంట్లు అధిక మొత్తంలో సరుకును నాణ్యత లేకుండా తెప్పిస్తున్నారని జాయింట్ కలెక్టర్, ఆదివారం జరిగిన వేలం పాట నందు గమనించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. రైతులు పంట అమ్మకమునకు వచ్చేటప్పుడు మీ యొక్క సరుకును ఆరబెట్టుకొని, గ్రేడింగ్ చేసి, మురుగులు లేకుండా నాణ్యమైన సరుకును తీసుకొనిరావలెననీ మరియు తప్పని సరిగా ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పొలం పాసు పుస్తకము మరియు బ్యాంకు అకౌంట్ పుస్తకము జిరాక్సు కాఫీలు వెంట తీసుకొనిరావలసినదగా తెలిపారు.